సూర్య
18వ వసంతంలోకి ...
www.suryaa.com
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
గురువారం | 3 జూలై 2025 | విజయవాడ
సంపుటి 18 | సంచిక 252
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...


APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - గ్రీష్మ ఋతువు, అషాఢ మాసం శుక్ల పక్షం అష్టమి మ.2.40 వరకు, హస్త మ.3.08 వరకు వర్జ్యం రా.11.57 నుంచి 1.40 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.9.53 నుంచి 10.45 వరకు తిరిగి మ.3.06 నుంచి 3.58 వరకు

## భారత్ కోరుకునేది
# శాంతియుత విశ్వం
## బ్రిక్స్ సదస్సుపై ప్రధాని మోడీ కీలక వ్యాఖ్యలు

● ఐదు దేశాల పర్యటనకు బయలుదేరి వెళ్లిన ప్రధాని మోడీ ● బ్రిక్స్ కూటమి బలోపేతానికి సహకరిస్తామని వెల్లడి ● ఘనా, నమీబియా పార్లమెంటుల్లో ప్రసంగించనున్న ప్రధాని


6 లో

బ్రెజిల్‌లో జులై 6, 7 తేదీల్లో జరగనున్న 'బ్రిక్స్' కూటమి సదస్సుపై భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ శాంతియుతమైన బహుళ ధ్రువ ప్రపంచాన్ని కోరుకుంటోందని ఆయన స్పష్టం చేశారు. బ్రిక్స్ దేశాల మధ్య భాగస్వామ్యాన్ని బలోపేతం చేసే లక్ష్యానికి కట్టుబడి ఉంటామన్నారు. బ్రిక్స్‌లో ఒక వ్యవస్థాపక దేశం హోదాలో ఆ కూటమి బలోపేతానికి అన్ని రకాల చర్యలను చేపడుతామని మోదీ వెల్లడించారు.

## వారసుడుని నియమించే అధికారం
# మీకు లేదు

● చైనాకు బౌద్ధ మతగురు దలైలామా షాక్ ● గాడెన్ ఫోడ్రోంగ్ ట్రస్ట్‌కు మాత్రమే ఆ అధికారం ఉందని వెల్లడి ● మరెవరికీ జోక్యం చేసుకో కూడదని స్పష్టీకరణ

బౌద్ధుల మత గురువు దలైలామా చైనాకు గట్టి షాక్ ఇచ్చారు. తమ చెప్పుచేతల్లో ఉండే కీలుబొమ్మను దలైలామా వారసుడిగా ఎంపిక చేయాలని భావిస్తున్న చైనాకు ఈ విధంగా గట్టి చెంపదెబ్బ కొట్టారు. గాడెన్ ఫోడ్రోంగ్ ట్రస్ట్‌కు మాత్రమే తన వారసుడిని నిర్ణయించే అధికారం ఉంటుందని, అది కూడా తన మరణానంతరం మాత్రమే జరుగుతుందని టిబెట్ బౌద్ధమత గురువు దలైలామా స్పష్టం చేశారు.


6 లో


## షేక్ హసీనాకు ఆరు నెలలు జైలు శిక్ష

● కోర్టు ధిక్కరణ కేసులో అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ తీర్పు ● గతేడాది దేశం విడిచి వెళ్లిన తర్వాత హసీనాకు ఇదే తొలి శిక్ష ● మానవ హననం కేసులోనూ తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న హసీనా


6 లో

## యుద్ధాన్ని ముగిస్తామంటేనే కాల్పుల విరమణ
వివరాలు-6లో

## నష్టాల్లో స్టాక్
# మార్కెట్‌లు



5 లో

● అమెరికా టారిఫ్ గడువు భయం ● 287 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్ ● 88 పాయింట్లు పతనమైన నిఫ్టీ ● డాలరుతో రూపాయి మారకం విలువ రూ.85.68

## మరణాలకుకొవిడ్ వ్యాక్సిన్
# కారణం కాదు



6 లో

### కేంద్రం కీలక ప్రకటన

కరోనా మహమ్మారి తర్వాత దేశంలో ఆకస్మిక మరణాల సంఖ్య పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా 40 ఏళ్ల లోపు వారు కూడా కార్డియాక్ అరెస్ట్‌తో ప్రాణాలు కోల్పోతుండటం కలవరపెడుతోంది.

# జయహో భారత్

● ఐదేళ్లలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపొందనున్న దేశం ● ప్రపంచవ్యాప్తంగా యుద్ధ మేఘాలు కమ్ముకున్నా వెరవని తీరు ● ప్రతికూల పరిస్థితులు భారత్ అధిగదమించి జీడీపీలో దూసుకెళ్తోంది ● 2030 నాటికి జర్మనీని సైతం అధిగమించటం ఖాయం ● కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీ


6 లో

## గ్రామీణాభివృద్ధికి
# పెద్దపీట
### డిప్యూటీ సీఎం పవన్ కళ్యాన్


2 లో

రాష్ట్రంలో గ్రామీణాభివృాఎద్ధికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఫామ్ పాండ్స్ నిర్మాణం పూర్తి చేసి రైతులకు అందు బాటులోకి తెచ్చినట్టు వెల్లడించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా తెలిపారు. ఈ వ్యవసాయ కుంటలు కరవు పరిస్థితుల్లో కూడా రైతులకు ఆసరాగా నిలుస్తాయని పవన్ పేర్కొన్నారు.

## బడుగులపై
# బలవంతమేల

● జీవోకు విరుద్ధంగా ఫీజుల స్వీకరణ ● జీవోను తక్షణం అమలు చేసి ఫీజులను నియంత్రించాలి ● సీఎం రేవంత్ రెడ్డికి బీసీనేత ఎంపీ ఆర్ కృష్ణయ్య లేఖ


7 లో

ప్రభుత్వం విడుదల చేసిన జీవోకు విరుద్ధంగా కాలేజీ యాజమాన్యాలు బలవంతంగా ఫీజులను వసూలు చేస్తున్నారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య ధ్వజమెత్తారు.. జీవోకు వ్యతిరేకంగా ఫీజులు బలవంతంగా వసూలు చేస్తున్నకాలేజీలు అరికట్టాలని ముఖ్యమంత్రికి లేఖ రాశారు.

## కుటుంబానికి పెద్దకొడుకులా
# సేవ చేస్తున్నా

● రెట్టింపు సంక్షేమం అందిస్తున్నాం ● నేరాలు చేస్తారు... నాపై నెపం నెడతారు ● ఇప్పుడున్నది 2014 సీఎం కాదు... 1995 సీఎం ● ఏడాదిలో కుప్పానికి హంద్రీ-నీవా నీళ్లు ● కుప్పం ప్రజా వేదికలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు


2 లో

సూర్య వెబ్‌సైట్
సూర్య ఈ - పేపర్

## బాధ్యతతో ప్రజలకు
# మెరుగైన సేవలు

● సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి మంచి స్పందన ● మంత్రి సారధి


2 లో

మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని తెలిపారు.

## జగన్‌కు ఇస్తున్న వెసులుబాటు
# సామాన్యుడికి వర్తిస్తుందా?

● జగన్ రెడ్డిపై ఉన్న అన్ని కేసులపై విచారణ వేగవంతం చేయాలి ● టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య



2 లో

సింగయ్య మృాతి కేసులో దర్యాప్తును నిలిపివేయాలని హైకోర్టు స్టే ఇవ్వడం ఆశ్చర్యం కలిగించిందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ఆవేదన వ్యక్తం చేశారు. కేసు పూర్వాపరాలు పరిశీలించకుండా తదుపరి చర్యలు నిలిపివేయాలని కోర్టు అనడం బాధాకరమని మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశం అన్నారు. సింగయ్య మరణంపై పోలీసులు విచారణ జరిపితే కుట్రలు బయటపడతాయని జగన్మోహన్ రెడ్డి భయపడుతున్నాడు కాబట్టే కోర్టులను ఆశ్రయిస్తున్నారని ఆయన అన్నారు.

## వంతెన నిర్మాణంపై మాట
# నిలబెట్టుకున్నా

● బూదిలి వద్ద వంతెన నిర్మాణానికి భూమి పూజ ● రూ.8.52 కోట్లతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం ● 2027లోగా వంతెనను వినియోగంలోకి తీసుకొస్తా ● రెండో విడతలో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ ● వలస పక్షుల రాజకీయంతో ఒరిగింది శూన్యం : మంత్రి సవిత విసుర్లు


2 లో

ఎన్నికల ముందు బూదిలి పంచాయతీ వాసులకు ఇచ్చిన మాటలను నిలబెట్టుకున్నాని, 2027 నాటికి చిత్రావతి నదిపై వంతెనను నిర్మించి వినియోగంలోకి తీసుకొస్తానని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు.



## గ్రామీణాభివృద్ధికి పెద్దపీట - డిప్యూటీ సీఎం పవన్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో గ్రామీణాభివృద్ధికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఫామ్ పాండ్స్ నిర్మాణం పూర్తి చేసి రైతులకు అందు బాటులోకి తెచ్చినట్టు వెల్లడించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా తెలిపారు. ఈ వ్యవసాయ కుంటలు కరవు పరిస్థితుల్లో కూడా రైతులకు ఆసరాగా నిలుస్తాయని పవన్ పేర్కొన్నారు. వీటి నిర్మాణం ద్వారా నిస్సారమైన భూములకు సైతం జీవం పోయవచ్చని, భూగర్భ జలాల మట్టం పెరగడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. ఈ ఫామ్ పాండ్స్ వల్ల ఇప్పటివరకు సుమారు 1 టీఎంసీ నీటిని నిల్వ చేసే సామర్థ్యం పెరిగిందని, అదే సమయంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ శ్రామికులకు పని కల్పించినట్టు అయిందని ఆయన తెలిపారు. రైతుల సహకారంతోనే ఈ బృహత్కార్యం సాధ్యమైందని పవన్ అన్నారు. వ్యవసాయ కుంటల ఆవశ్యకతను గ్రహించి, తమ పొలాల్లో వాటిని తవ్వించుకోవడానికి ముందుకు వచ్చిన రైతులందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా, ఈ యజ్ఞంలో పాలుపంచుకున్న గ్రామీణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి మొదలుకొని క్షేత్ర స్థాయి సహాయకుల వరకు సిబ్బందికి, ఉపాధి హామీ కూలీలకు ఆయన పేరుపేరునా అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, ఆర్. డబ్ల్యు. ఎస్. శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఈ నెల 4వ తేదీ ఉదయం ప్రకాశం జిల్లా మార్కాపురం నియోజకవర్గంలో పర్యటిస్తారు. జిల్లాకు సంబంధించి రూ.1290 కోట్ల విలువైన అతి పెద్ద తాగు నీటి పథకం పనులకు నరసింహపురం గ్రామంలో శంకుస్థాపన చేస్తారు. 10 లక్షల మందికి తాగు నీటిని అందించేలా ప్రణాళికలు రూపొందించారు. అనంతరం ఉదయం 10 గం.కి నిర్వహించే బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ ప్రసంగిస్తారని పార్టీ కార్యాలయం ప్రకటన విడుదల చేసింది.

# కుటుంబానికి పెద్దకొడుకులా సేవ చేస్తున్నా



● రెట్టింపు సంక్షేమం అందిస్తున్నాం ● నేరాలు చేస్తారు... నాపై నెపం నెడతారు ● ఇప్పుడున్నది 2014 సీఎం కాదు... 1995 సీఎం ● ఏడాదిలో కుప్పానికి హంద్రీ-నీవా నీళ్లు ● కుప్పంలో విమానాశ్రయం ఏర్పాటు దిశగా అడుగులు ● నియోజకవర్గంలో ఆలయాల అభివృద్ధికి రూ.50 కోట్లు ● కుప్పం అభివృద్ధికి బ్రహ్మాండమైన ప్రణాళిక ● కుప్పం ప్రజా వేదికలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

కుప్పం, జులై 2:- విధ్వంసమైన రాష్ట్రాన్ని వికాసం వైపు అడుగులు వేయిస్తూ.. సంక్షేమం అభివృద్ధి చేపడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తూ.. ప్రతి కుటుంబానికి పెద్ద కొడుకుగా పని చేస్తున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. రెండు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రూ.1292.74 కోట్ల విలువైన అభివృద్ధి, సంక్షేమ, ప్రత్యేక పథకాల ప్రారంభోత్సవ, శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అలాగే కుప్పంలో రూ.1271.65 కోట్ల పెట్టుబడులు పెట్టే వివిధ కంపెనీలతో ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుంది. ఈ సందర్భంగా కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం, తుంసీ ఏపీ మోడల్ స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన ప్రజా వేదిక సభలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. కుప్పం ప్రజలతోనూ.. అలాగే వివిధ పథకాల లబ్దిదారులను ఉద్దేశించి చంద్రబాబు ప్రసంగించారు. ఈ సందర్భంగా కుప్పం అభివృద్ధి ప్రణాళికలను వివరించడంతోపాటు... రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చెప్పారు. ఇదే సందర్భంలో అభివృద్ధికి ఆటంకం కలిగిస్తూ... రాజకీయాలను నేరమయం చేసే కొన్ని పార్టీల కుట్రలను సీఎం వివరించారు.

**కుప్పంలోని చివరి ఎకరానికీ హంద్రీ-నీవా నీళ్లు**

కుప్పం అభివృద్ధికి బ్రహ్మాండమైన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. నియోజకవర్గాన్ని సర్వతోముఖాభివృద్ధి సాధించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్టు సీఎం వెల్లడించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా మీ ముందుకు వచ్చా. దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా కుప్పాన్ని తయారు చేస్తాం. రూ.3,890 కోట్ల వ్యయం చేసి హంద్రినీవా పనులు పూర్తి చేస్తున్నాం. కుప్పంలో ఇప్పటికే హంద్రీ-నీవా కాల్వల లైనింగ్ పనులు జరుగుతున్నాయి. కుప్పం నియోజకవర్గంలో రూ.42.07 కోట్లతో 30.14 కిలో మీటర్ల మేర హెచ్ఎన్ఎస్ఎస్ కాల్వ పనులు పూర్తయ్యాయి. కుప్పంలో చివరి ఆయకట్టు వరకూ నీళ్లు తీసుకువస్తాం. ఈ ఏడాదిలోనే కుప్పం నియోజకవర్గానికి హంద్రీనీవా నీళ్లు పారిస్తాం. అభివృద్ధి చేసే వారికి మాత్రమే సంక్షేమం గురించి మాట్లాడే హక్కు ఉంటుంది. అప్పు చేసి సంక్షేమం చేస్తామనటం ఏం పరిపాలన..? అప్పు తెచ్చి అభివృద్ధి చేసి వచ్చిన ఆదాయాన్ని సంక్షేమానికి ఖర్చు చేయటమే నిజమైన ఆర్థిక వ్యవస్థ. గత ఏడాదిగా రాష్ట్రంలో ఈ విధానాన్నే అవలంబిస్తున్నాం. ప్రజలంతా ఆశీర్వదించబట్టే ఏడాదిగా సుపరిపాలనను రాష్ట్రంలో అందిస్తున్నాం. కుప్పంలో రూ.1292 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనుల్ని చేస్తున్నాం. ఇప్పటికే రూ.125 కోట్ల విలువైన పనులు కూడా పూర్తి అయ్యాయి. రాష్ట్రంలో గుంతలు లేని రహదారులే లక్ష్యంగా పనిచేసాం. గతంలో మహిళలు కట్టెల పొయ్యిపై వంట చేయకూడదని దీపం పథకం అమలు చేశాం. నాడు దీపంతో గ్యాస్ కనెక్షన్లు ఇచ్చాం.. నేడు దీపం-2.0తో ఉచిత సిలెండర్లు ఇస్తున్నాం. స్వర్ణ కుప్పం ప్రాజెక్టులో భాగంగా రహదారులను సీసీ, బీటీ రోడ్లుగా మారుస్తున్నాం. కుప్పం నియోజకవర్గంలో ప్రతీ ఇంటిలోనూ వంటగ్యాస్ ఉంది. అని చంద్రబాబు వెల్లడించారు.

# బాధ్యతతో ప్రజలకు మెరుగైన సేవలు

● సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి మంచి స్పందన ● మంత్రి సారథి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ఎంతో బాధ్యతతో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నదని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వము ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి బుధవారం నూజివీడు నియోజకవర్గం నూజివీడు మండలం సీతారామపురం గ్రామంలో పాల్గొని ఇంటింటినీ సందర్శించి వారితో ఆప్యాయంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వివరించి వారికి ప్రభుత్వం నుండి అందుతున్న లబ్ది వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని పలువురు ప్రజలు కూటమి ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారని, ఇది బాధ్యత కలిగిన మంచి ప్రభుత్వం అని మంత్రికి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని తెలిపారు. సుపరిపాలన తొలి అడుగు పేరుతో ప్రతి పల్లెలోనూ కూడా రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి ఎమ్మెల్యేలు, మంత్రులు ప్రతి పల్లెల్లో తిరుగుతుంటే అద్భుతమైన స్పందన ప్రజల నుండి వస్తోందని ఎక్కడికి వెళ్లినా కూడా ప్రజలు ఇది మా ప్రభుత్వం సుపరిపాలన అందించే మంచి ప్రభుత్వము వారి ఆశలు, ఆకాంక్షలు తీర్చే ప్రభుత్వమని ప్రజలు సంతోషంగా చెప్పుతున్నారని తెలిపారు. గతంలో అరాచక పాలన ప్రభుత్వం ఉన్నదని, ప్రజలను అనేక విధాలుగా భయభ్రాంతులను గురి చేశారని తెలిపారు. సంక్షేమం అంటే అన్ని పథకాలు ఆపేసి నాలుగు పథకాలు అమలు చేయడం కాదు, సంక్షేమం ఇస్తూ అన్ని పథకాలు అమలు చేయడం నాయకుని లక్ష్యమని,రూ .3 వేలు ఇస్తున్న పెన్షన్ పెద్ద ఎత్తున రూ.4 వేలకు పెంచి



పెన్షన్ ఇవ్వడం జరుగుతోందన్నారు. గత ప్రభుత్వం 45 లక్షల మందికి అమ్మఒడి వేస్తే ప్రస్తుత కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పేరుతో 67 లక్షల మంది పిల్లలకు రూ.10 వేల కోట్లు ఇవ్వడం జరిగింది. దీపం పథకం, అన్నా క్యాంటీన్లు ప్రారంభించామన్నారు. తాము బాధ్యతతో ప్రజల కోసం పని చేస్తున్నామనీ, ఇంకా చేయలసింది ఎంతో ఉందన్నారు.

# చిత్రావతి వంతెన నిర్మాణంపై మాట నిలబెట్టుకున్నా

● బూదిలి వద్ద వంతెన నిర్మాణానికి భూమి పూజ ● రూ.8.52 కోట్లతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం ● 2027లోగా వంతెనను వినియోగంలోకి తీసుకొస్తా ● తొలి విడతలో ఇళ్ల స్థలాలు కలిగిన 56 ఇళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు ● రెండో విడతలో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ ● వలస పక్షుల రాజకీయంతో ఒరిగింది శూన్యం ● రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఎన్నికల ముందు బూదిలి పంచాయతీ వాసులకు ఇచ్చిన మాటలను నిలబెట్టుకున్నాని, 2027 నాటికి చిత్రావతి నదిపై వంతెనను నిర్మించి వినియోగంలోకి తీసుకొస్తానని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యుఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. గోరంట్ల మండలం బూదిలి పంచాయతీ చిత్రావతి నదిపై రూ.8.52 కోట్లతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి మంత్రి సవిత బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, చిత్రావతి వరదల సమయంలో ఎందరో అమాయకులు ప్రాణాలు కోల్పోయారన్నారు. ఇదే విషయం సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లగా, చిత్రావతి నదిపై వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేశారన్నారు. రూ.8.52 కోట్లతో బూదిలి గ్రామం వద్ద హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో పీఎంజీఎస్ వై నిధులతో వంతెనను నిర్మించనున్నట్లు వెల్లడించారు. గడువులోగా బూదిలి వంతెన నిర్మాణం పూర్తి చేస్తామని, 2027 నాటికి వినియోగంలోకి తీసుకొస్తామని మంత్రి సవిత స్పష్టంచేశారు.

**నా మాట నిలబెట్టుకున్నా...**

గత ఎన్నికల సమయంలో బూదిలి పంచాయతీ ఎన్నికల ప్రచానికి వచ్చిన సమయంలో వంతెన నిర్మాణ విషయమై పంచాయతీ వాసులు తన దృష్టికి తీసుకొచ్చారని మంత్రి సవిత గుర్తు చేశారు. ఎన్నికల్లో గెలవగానే, బూదిలి వద్ద వంతెనను నిర్మిస్తానని హామీ ఇచ్చానని తెలిపారు. ఆ మాట ప్రకారం బూదిలి వాసులు తనను ఆదరించారని, వారికి ఇచ్చిన హామీ మేరకు వంతెన నిర్మాణానికి నిధులు రప్పించానని తెలిపారు. బూదిలి వాసులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు.

**మరో రూ.20 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం**

జాతీయ ఉపాధి హామీ నిధులతో గోరంట్ల మండలంలో రూ.6 కోట్లతో సీసీ రోడ్లు, కాలువలు నిర్మించామని, 70 గోకులం షెడ్లతో పాటు 40 నీటి తొట్టెలు ఏర్పాటు చేశామని మంత్రి సవిత తెలిపారు. బూదిలి పంచాయతీలో ఇప్పటికే రూ.20 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు, కాలువలు నిర్మించినట్లు వెల్లడించారు. మరో రూ.20 లక్షలతో సీసీ రోడ్లు, కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామన్నారు. నిధులు మంజూరుకాగానే, పనులు ప్రారంభిస్తామన్నారు. ఈ ఏడాదిలో బూదిలి పంచాయతీలో 26 మందికి వైద్య సేవల నిమిత్తం రూ.26 లక్షల మేర సీఎంఆర్ఎఫ్




నిధులు అందజేశామన్నారు. పంచాయతీలో మొదటి విడతగా ఇళ్ల స్థలాలు కలిగిన 56 మంది లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణానికి నిధులు ఇవ్వబోతున్నట్లు తెలిపారు. రెండో విడతలో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో ఇంటి నిర్మాణానికి నిధులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు.

**వలస పక్షులతో ఒరిగింది శూన్యం**

వలస పక్షుల రాజకీయాలతో పెనుకొండ నియోజక వర్గంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని, వారి వల్ల ఒరిగిందేమీ లేదని మంత్రి సవిత విమర్శించారు. వైసీపీ పాలనలో నాటి పాలకులు వ్యక్తిగత లబ్ధికే తప్ప ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలో చెప్పిన హామీలనే కాదు చెప్పని హామీలను కూడా అమలు చేసిందని వెల్లడించారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తోందని తెలిపారు. అంతకుముందు మంత్రి చిత్రావతి నదికి జలహారతి ఇచ్చి, పసుపు కుంకుమతో గంగమ్మకు పూజలు నిర్వహించారు.

# సిఆర్‌డిఏ రీజియన్‌లో భూసమీకరణకు మారిన నిబంధనలు




● రెసిడెన్షియల్ అసోసియేషన్‌కు యూజర్ ఛార్జీల వసూలు బాధ్యత ● కొత్త రూల్స్ విడుదల చేసిన ప్రభుత్వం ● ఆరునెలల్లో ప్రక్రియ పూర్తి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సిఆర్‌డిఏ రీజియన్‌లో తాజా భూసమీకరణకు ప్రభుత్వం నిబంధనలు మార్చింది. రాజధాని పరిధిలో కొత్తగా సమీకరించే భూముల నుండి తీసుకునే ప్లాట్ల నిర్వహణ కమిషనర్ గుర్తించిన రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ లేదా స్థానిక సంస్థ యూజర్ ఛార్జీలు వసూలు చేయడం ద్వారా నిర్వహించాలని, సమీకరించిన భూములపై సర్వహక్కులూ కమిషనర్‌వేనని స్పష్టం చేసింది, మరలా తిరిగి తీసుకోబోమని ముందుగానే రైతులు ధృవీకరించుకోవాల్సి ఉంది. భూములిచ్చే రైతులు ఆన్‌లైన్ పద్ధతిలో ఆధార్ గుర్తింపు ఓటిపి ద్వారా తిరిగి తీసుకోవడానికి వీల్లేని పద్ధతుల్లో భూములు అప్పగించ డంతోపాటు స్వచ్ఛందంగా భూములు ఇస్తున్నట్లు వేలిముద్ర వేయాలని కొత్త నిబంధనలు చెబుతున్నాయి. ప్రస్తుతం అమరావతి రాజధాని 217 చదరపు కిలోమీటర్లు పరిధిలో కాకుండా అదనంగా భూములు సమీకరించాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా ఇటీవల జరిగిన క్యాబినెట్ సమావేశంలోనూ కొత్త రూల్స్‌కు ఆమోదం తెలిపారు. కొత్త రూల్స్‌కు సంబంధించిన ఉత్తర్వులను పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ మంగళవారం విడుదల చేశారు. ప్రజా రాజధాని పరిధిలో ఏర్పాటు చేయనున్న విమానాశ్రయాలు, పోర్టులు ఇతర సదుపాయాలు కల్పించేందుకు వీలుగా అదనపు భూములు సమీకరిస్తున్నట్లు అందులో పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న క్యాపిటల్ సిటీ ఏరియాను మినహాయించి మిగిలిన రీజియన్ పరిధిలో సమీకరించే భూములకు ఈ నిబంధనలు వర్తింపజేయనున్నారు. దీన్ని ఆంధ్రప్రదేశ్ క్యాపిటల్ రీజియన్ భూ సమీకరణ పథకం రూల్స్ 2025గా దీన్ని పిలవనున్నారు.


**ఇవి సెక్షన్లు :** ఈ పథకం కింద తీసుకునే భూములకు ఎపిసిఆర్‌డిఏ చట్టం 2014లోని సెక్షన్ 43(3) కింద ప్లాట్లు అప్పగించనున్నారు. చట్టంలో 55(2) కింద రైతులు స్వచ్ఛందంగా భూములు ఇస్తున్నట్లుగా పరిగణించనున్నారు. రీజియన్ పరిధిలో ఎక్కడైనా కమిషనర్ గుర్తించిన ప్రాంతంలో సమీరించవచ్చని పేర్కొన్నారు, సెక్షన్ 43(5)(6) ప్రకారం ప్రభుత్వం గుర్తించి చెబితే దానికి కమిషనర్ అనుమతి పూలింగు ఏరియాలో నియమించే అధికారులు సెక్షన్ 55(4) కింద ప్రాంతాల వారీగా పూలింగు ప్రకటన చేయనున్నారు. నోటిఫికేన్ 1లో సూచించిన ఫార్మాల్లోని 55(5) కింద అభ్యంతరాలనూ వారు స్వీకరించే అధికారం కల్పించారు. సెక్షన్ 48(1), 50 ప్రకారం రైతుల నుండి భూములు దరఖాస్తులు తీసుకోనున్నారు. ఆమోదించిన అనంతరం రైతులకు ప్లాట్లు తిరిగి ఇచ్చేందుకు గతంలో మాదిరి కాకుండా ఒన్‌టైం పాస్ వర్డును వినియోగించనున్నారు. వాటిని సర్వే చేయనున్నారు. భూములపై అభ్యంతరాలను తెలిపేందుకు సెక్షన్ 56(2) కింద 30 రోజులుపాటు అవకాశం కల్పించారు. 2025 పూలింగు చట్టంలోని సెక్షన్ 44, సెక్షన్ 53కి అనుగుణంగా పార్కులు, ఆటస్థలాలు, తోటలకు, ఓపెన్‌స్పేస్‌కు 10 శాతం, రోడ్లు, యుటిలిటీ సేవలకు 30 శాతం, సామాజిక సదుపాయాలకు ఐదుశాతం, గృహాలకు ఐదుశాతం కేటాయించనున్నారు. ప్రభుత్వం గుర్తించిన చోట విమానాశ్రయం లేదా ఏదైనా అభివృద్ధి కోసం థర్డ్‌పార్టీకి పూలింగు భూములు ఇవ్వాల్సి వస్తే అటువంటి వారికి ఒకేచోట ప్లాట్లు కేటాయిస్తారు.

**నోటిఫికేషన్ వెలువడిన వెంటనే :** పూలింగు నోటిఫికేషన్ జారీచేసినప్పటి నుండి ఆయా ప్రాంతాల్లో భూములు రైతులు వినియోగించకోకుండా సెక్షన్ 49 ప్రకారం నిషేధించనున్నారు. సెకన్ 57(2) ప్రకారం తుది నోటిఫికేషన్ జారీచేసిన అనంతరం భూమి సిఆర్‌డిఏ పరమవుతుంది. సెక్షన్ 57(3) ప్రకారం రైతులకు ల్యాండ్ పూలింగు ఓనర్‌షిప్ సర్టిఫికెట్ ఇవ్వనున్నారు. దీనికి ప్రత్యేకంగా రిజిస్ట్రేషన్ అవసరం లేదని, చట్టపరంగా అన్ని హక్కులూ ఉంటాయని కొత్త నిబంధనల్లో పేర్కొన్నారు. 2013 భూసేకరణ చట్టంలోని 107,108 సెక్షన్ల కింద ఈ తరహా పద్ధతి ప్రవేశపెట్టినట్లు కొత్త నిబంధనలో పొందుపరిచారు. ఈ సర్టిఫికెట్‌ను ఆన్‌లైన్ పద్ధతిలోనే డౌన్‌లోన్ చేసుకోవచ్చని, అదే అసలు ధృవపత్రంగా గుర్తించనున్నామని తెలిపారు. సెటిల్‌మెంట్ రిజిస్టర్లో ఎండోమెంట్ భూములుగా ఉంటే వాటిని దేవాదాయభూములుగానే పరిగణిస్తామని, యాజమాన్య హక్కులు రైతులకు వర్తింపజేయనీయబోమని తెలిపారు. సమీకరించేందుకు ఉద్దేశించిన ప్రాంతంలో భూములన్నీటిని సిఆర్‌డిఏకు చెందుతాయని తెలిపారు. నీటివనరులను ధ్వంసం చేయకూడదని, చెట్ల సంరక్షించాలని నిబంధనల్లో పేర్కొన్నారు.

**అసైన్డ్ భూములుంటే :** అసైన్డ్ భూములను నాలుగు భాగాలుగా వర్గీకరించారు. వారికి కేటాయింపులు నిర్దేశిత నిబంధనల ప్రకారం కేటాయిస్తారు. శాశ్వత అసైనీలు, కొనుగోలు చేసుకున్నారా, ఎన్ని సంవత్సరాల క్రితం కొనుగోలు చేశారు అనే అంశాన్ని తహశీల్దార్ నిర్ధారించిన తరువాత వారికి ప్లాట్లు కేటాయిస్తారు. ఇతరులకు అమ్మిన భూములు, శివాయి జమిందారు భూమలును ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని నిబంధనల్లో పొందుపరిచారు. సెక్షన్ 55(4) ప్రకారం 2019 జనవరి ఒకటోతేదీ నాటికి జరిగిన ఆక్రమణలకు ఐదో కేటగిరీ కింద, అభ్యంతరకర ప్రభుత్వ భూముల్లో ఉన్న వారికి ఆరోకేటగిరీ కింద ప్లాట్లు తిరిగి ఇవ్వనున్నారు. పూలింగు ఏరియాలో జాయింట్ కలెక్టర్ ద్వారా నిర్ధారించిన అసైన్డ్, దేవాదాయ, వక్ఫ్ భూములపై అభ్యంతరాలను 15 రోజుల్లో తెలపాల్సి ఉంటుంది. పూలింగు ఏరియాలో అనధికార లేఅవుట్లలో ఉన్న రిజిస్టర్డ్ ప్లాట్ల విస్తీర్ణంలో 65 శాతం కనీసం 500 గజాలకు పెరగకుండా తిరిగి పొందేందుకు అవకాశం కల్పించారు. అనుమతి ఉన్న లేఅవుట్లను పూలింగు నుండి మినహాయించారు. గ్రామాల చుట్టుపక్కల గ్రామకంతంగా నిర్ధారించిన భూములనూ పూలింగు నుండి మినహాయించారు. నోటిఫికేషన్ విడుదలయ్యే నాటికి గ్రామాలకు శివారులో ఉండే కట్టడాలను మాత్రమే గ్రామకంతంగా నిర్ధారిస్తారు. పూలింగు పరిధిలోకి వచ్చే మత సంస్థలు ప్లానుకు ఇబ్బందిగా ఉందనిపిస్తే వారికి వేరేచోట భూములు కేటాయించనున్నారు. సర్వే నెంబర్లు రికార్డుల్లో కనిపించకపోతే అధికారుల సమన్వయం చేసుకుని యజమానికి ప్లాటు కేటాయించాలని నిబంధనల్లో పొందుపరిచారు. పూలింగుకు ఇచ్చిన భూమిపై కాంపిటెంట్ అథారిటీకి సర్వహక్కులూ కల్పిస్తూ ఫారం -2 కింద అంగీకారం తెలపాలి. ఫారం-3 ద్వారా రైతు ల్యాండ్ టైటిల్‌ను అప్పగించాల్సి ఉంటుంది. ఎల్‌పిఓసి పొందేందుకు ముందే భూమిని అమ్మాలనుకుంటే రైతు ఎన్‌ఓసి పొందాల్సి ఉంటుంది. అయితే కొనుగోలు చేసే భూమిని ఎల్‌పిఎస్‌కు అప్పగిస్తామని ఖచ్చితమైన హామీని ఇవ్వాల్సి ఉంటుంది. సెక్షన్ 43 ప్రకారం అథారిటీ జారీచేసే నోటిఫికేషన్ ద్వారా పూలింగు కింద తీసుకున్న భూముల్లో ప్రభుత్వం ఏమైనా చేయొచ్చని నిబంధనల్లో పొందుపరిచారు. . పూలింగు భూముల్లో అథారిటీగానీ టెండర్లు, బిడ్ల ద్వారా ఆహ్వానించే సంస్థలు, ఏజెన్సీలతోనైనా పనులు చేపట్టేందుకు వీలుగా నిబంధనలు పొందుపరిచారు. ప్లాను రూపొందించే క్రమంలో వీధిశూల ప్లాట్లు ఏర్పాటైతే వాటిని లాటరీలో చేర్చబోమని తెలిపారు. తిరిగి కేటాయించే ప్లాట్లను యాజమానుల ఇష్టం ప్రకారం ఒకే చోట కేటాయించేందుకు వీలు కల్పించారు. తుది ల్యాండ్ పూలింగు నోటిఫికేషన్ జారీచేసిన 12 నెల్లో ప్లాటును రైతుకు అప్పగించాలని, మూడేళ్లలో పూర్తిగా అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. సెక్షన్ 55(5) ప్రకారం నోటిఫికేషన్ జారీచేసిన 30 రోజుల్లో అభ్యంతరాలు తీసుకుంటామని, అయితే వాటిని పరిశీలించిన అనంతరం ఆమోదించేందుకు, తిరస్కరించేందుకు కాంపి టెంట్ అథారిటీకి హక్కులు ఉంటాయని పేర్కొన్నారు.

**ప్లాట్ల కేటాయింపు ఇలా :** పూలింగుకు భూములిచ్చిన రైతులకు సంబంధించి పట్టాదారులకు మెట్ట, జరీబులో నివాస ప్రాంతం 1000 గజాలు ఇవ్వనున్నారు. కమర్షియల్ ప్లాట్లను 250 గజాలు, 450 గజాల చొప్పున కేటాయిస్తారు. అసైన్డ్ భూములకు సంబంధించి మొదటి కేటగిరీ వారికి రెండు ప్రాంతాల్లోనూ 1000 గజాల చొప్పున కేటాయిస్తారు. కమర్షియల్ ప్లాట్లనూ 250, 450 గజాల చొప్పున ఇవ్వనున్నారు.

## తల్లికి వందనం రెండో జాబితా



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ ప్రభుత్వం తల్లికి వందనం పై మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే ప్రభుత్వం ఈ పథకం కింద లబ్దిదారులకు నిధులు విడుదల చేసింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఎంత మంది పిల్లలు ఉంటే అందరికీ ఈ పథకం అమలు చేస్తోంది. కాగా, కొత్త బడుల్లో చేరుతున్న వారికి అవకాశం కల్పిస్తూ తాజా మార్గదర్శకాలు ఖరారు చేసింది. ఈ రోజు వరకు కొత్తగా పాఠశాలల్లో ఒకటో తరగతిలో చేరే వారికి ఈ పథకం అమలు చేయనున్నారు. ఇక.. రెండో జాబితా ఇప్పటికే సచివాలయాలకు చేరింది. ప్రభుత్వం తల్లికి వందనం పథకం పై కీలక అప్డేట్ ఇచ్చింది. ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రతిష్ఠాత్మ కంగా అమలు చేస్తోంది. అర్హులై ఉండీ పథకం అమలు కాని వారి నుంచి ఫిర్యాదులు తీసుకొని పరిష్కారం చేయాలని నిర్ణయించింది. ఇప్పటికే వార్డు - గ్రామ సచివాలయాలకు లబ్దిదారుల నుంచి వచ్చిన అభ్యర్ధనల పైన పరిశీలన జరుగుతోంది. కాగా. ఇవాళ సాయంత్రం వరకు ఒకటో తరగతిలో చేరే పిల్లలకే పథకం నగదు అందుతుందని విద్యాశాఖ అధికారులు తెలిపారు. తొలి విడతలో డబ్బులు జమ కానివారు, ఒకటో తరగతిలో చేరే పిల్లలు, ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులకు మాత్రం ఈ నెల 5న ఖాతాల్లో డబ్బుల్ని జమ చేస్తామని ప్రభుత్వం తెలిపింది. ఈ క్రమంలో రెండో విడత తల్లికి వందనం వెరిఫికేషన్‌ను అధికారులు సిద్ధం చేస్తున్నారు. ప్రభుత్వ తాజా ఆదేశాలతో బుధవారం సాయంత్రం వరకు ఒకటో తరగతిలో చేరే పిల్లలకు ఈ పథకం కింద డబ్బులు అందనున్నాయి.

## వల్లభనేని వంశీ విడుదల



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ విజయవాడ జైలు నుంచి విడుదలయ్యారు. నకిలీ ఇళ్ల పట్టాల కేసులో ఈనెల 1న వంశీకి న్యూజివీడు సెకండ్ అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. లక్ష రూపాయలకు 2 ష్యూరిటీలు, వారానికి రెండుసార్లు స్టేషన్ కి రావాలంటూ కోర్టు షరతులు పెట్టింది. 2019 ఎన్నికల్లో గన్నవరం నియోజకవర్గంలో ఓటర్లను ప్రభావితం చేసేందుకు నకిలీ ఇళ్లపట్టాలు పంపిణీ చేసిన ఆరోపణలతో.. అదే ఏడాది అక్టోబర్ 18న హనుమాన్ జంక్షన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. వంశీతో సహా 9 మందిపై ఎఫ్ఐఆర్ ఫైల్ చేశారు. ఈ కేసుతో పాటు ఇప్పటి వరకూ ఆయనపై నమోదైన భూకబ్జా, గన్నవరంలో టీడీపీ కార్యాలయంపై దాడి, సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులతో సహా అన్ని కేసుల్లో బెయిల్ రావడంతో కాసేపటి క్రితం విజయవాడ డిస్ట్రిక్ట్ జైలు నుంచి విడుదలై బయటకు వచ్చారు. కాగా వల్లభనేని వంశీపై 11 మొత్తం కేసులు నమోదు అయ్యాయి. ఫిబ్రవరి 16న ఏపీ పోలీసులు వల్లభనేనిని హైదరాబాద్‌లో అరెస్ట్ చేశారు. నాటి నుంచి దాదాపు 140 రోజుల పాటు జైలులో ఉన్నారు వంశీ. వంశీ సతీమణి పంకజ శ్రీ, వైఎస్సార్సీపీ కృష్ణ జిల్లా అధ్యక్షుడు పేర్ని నాని, ఎమ్మెల్సీ తలశిల రఘురాం, మాజీ ఎమ్మెల్యేలు సింహాద్రి రమేష్, కైలే అనిల్, పెనమలూరు నియోజకవర్గ ఇంచార్జ్ దేవ భక్తుని చక్రవర్తిలతో పాటు వైస్సార్సీపీ శ్రేణులు, వంశీ అభిమానులు జైలు వద్దకు భారీ ఎత్తున వచ్చి స్వాగతం పలికారు. వల్లభనేని వంశీ 2009, 2014లో తెలుగుదేశం పార్టీ తరఫున గన్నవరం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించారు.

## శ్రీశైలం భక్తులకు గుడ్ న్యూస్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రఖ్యాత శైవక్షేత్రం శ్రీశైలంలో వెలసిన శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామివారి దర్శనానికి వెళ్లే భక్తులకు ఆలయం అధికారులు గుడ్ న్యూస్ చెప్పారు. సామాన్య భక్తులకు మల్లికార్జునుడి ఉచిత స్పర్శ దర్శనం అందుబాటులోకి వచ్చింది. మంగళవారం నాడే దీన్ని లాంఛనంగా ప్రారంభించారు ఆలయం అధికారులు. దీంతో మలన్నను దర్శించుకోవడానికి వచ్చే భక్తుల సంఖ్య అమాంతంగా పెరిగింది. ఉదయం ఉచిత దర్శనం, స్పర్శ దర్శనాలను కల్పించారు. దాదాపుగా సంవత్సరకాలం తరువాత శ్రీశైలంలో ఉచిత స్పర్శ దర్శనం సేవలు ప్రారంభం కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇదివరకట్లాగే ప్రతి మంగళ, బుధ, గురు, శుక్ర వారాల్లో మధ్యాహ్నం స్పర్శ దర్శనం ఉంటుంది. మధ్యాహ్నం 1:45 నుంచి 3:45 నిమిషాల వరకు వరకు భక్తులకు అనుమతి ఇస్తారు. మల్లికార్జున స్వామి స్వయంగా స్పర్శించే భాగ్యం భక్తులకు అందుబాటులోకి వచ్చింది. దీనికోసం కొత్తగా టోకెన్ విధానాన్ని అమలులోకి తీసుకొచ్చారు ఆలయ అధికారులు. దీనితోపాటు ప్రతి రోజు ఆఫ్ లైన్ లో కూడా శ్రీశైలంలో గల ప్రత్యేక కౌంటర్ల ద్వారా ఉచిత స్పర్శదర్శనం టోకెన్లను జారీ చేస్తామని శ్రీశైలం దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరావు అన్నారు. భక్తుడి పేరు, ఆధార్, ఫోన్ నంబర్ నమోదు చేసి టోకెన్లు ఇస్తామని తెలిపారు. టోకెన్లను స్కానింగ్ చేసుకున్న తర్వాత భక్తులు ఉచిత దర్శనానికి వెళ్లాల్సి ఉంటుందని పేర్కొన్నారు. మధ్యాహ్నం పూట కూడా స్పర్శదర్శనం కల్పించాలంటూ భక్తుల నుంచి పెద్ద ఎత్తున వస్తోన్న విజ్ఞప్తులను దృష్టిలో ఉంచుకుని అధికారులు ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. దీన్ని పునఃప్రారంభించారు. మధ్యాహ్నం వేళల్లో స్పర్శ దర్శనం కల్పించడానికి వైదిక కమిటీ, అధికారులు గతంలోనే తమ సుముఖత వ్యక్తం చేశారు. చంద్రబాబు ప్రభుత్వానికి కేంద్రం బిగ్ షాక్..ఢిల్లీలో మారుతున్న లెక్కలు గతంలో సేవా టికెట్ల జారీలో కీలక మార్పులు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఆలయంలో జారీ చేసే అన్ని రకాల ఆర్జిత సేవలు, స్పర్శ దర్శనం టికెట్లను ఇకపై ఆన్‌లైన్ ద్వారా మాత్రమే బుక్ చేసుకోవాల్సి ఉంటుంది.

## వైసీపీ ఒక రాజకీయ పార్టీ కాదు ఉగ్రవాద సంస్థ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : జగన్ రెడ్డి చేసిన పాపాలు వెంటాడుతున్నాయని.. సింగయ్య మృతి కేసుతో పాటు.. మిగిలిన కేసుల్లో కూడ శిక్ష అనుభవించక తప్పదని.. లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు అన్నారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. సింగయ్య మృతిపై మానవత్వం లేని మృగంలా జగన్ రెడ్డి వ్యవహరించాడనే అపవాదు రావడంతో సింగయ్య భార్యతో నేర రచయితలు రాయించిన స్క్రిప్ట్ చదివించారని చెప్పారు. అసలు ఘటన తెలిసిన వెంటనే రాజకీయాలకు తావులేకుండా ఆసుపత్రికి వెళ్లి సింగయ్య కుటుంబానికి సాయం చేసింది మా టీడీపీ నాయకుడు కల్లూరి శ్రీను అని చెప్పారు. జగన్ పాలనలో ఎన్నో అత్యాచారాలు హత్యలు జరిగాయి.. చేసిన వారు వైసీపీ వాళ్లు అయితే.. బాధితులను బెదిరించి ప్రెస్ మీట్ లు పెట్టే అలవాటు జగన్ రెడ్డిదని చెప్పారు. తన కార్యకర్త తన కారు క్రింద పడి చనిపోతే జగన్ రెడ్డి వెంటనే ఎందుకు స్పందించలేదు? రక్తపు మడుగుల్లో ఉన్న సింగయ్యను ఆసుపత్రికి తీసుకెళ్లమని ఎందుకు ఆదేశించలేదు ? ఇంత సంఘటన జరిగాక ఒక్క గంటైనా తన కార్యక్రమాన్ని ఎందుకు వాయిదా వేసుకోలేదు? మానవత్వాన్ని ఎందుకు ప్రదర్శించలేదని ప్రశ్నించారు. మానవత్వం ఉన్న నాయకుడిగా మా యువ నాయకుడు లోకేష్.. చనిపోయింది మీ కార్యకర్త అయినా వెంటనే సింగయ్య కుటుంబాన్ని పరామర్శించి, ఆదుకోవాలని ఆదేశించారని చెప్పారు. దాన్ని కూడా తప్పుబట్టే ప్రయత్నం చేస్తున్నారు. సింగయ్య భార్య అబద్దాలు మాట్లాడలేక తడబడతాఉంటే.. పక్కన ఉన్న వైసీపీ మూకలు లోకేష్ మనుషులు వచ్చి బెదరించారని చెప్పాలని స్క్రిప్ట్ చదివిస్తున్నారని చెప్పారు. చిన్నదెబ్బలు తగిలినా తన భర్త ఎలా చనిపోయాడో తెలియదు అన్నట్లు ఆమెతో మాట్లాడించారని చెప్పారు. జగన్ రెడ్డి ఎంత దుర్మార్గుడో రాష్ట్రం మొత్తానికి తెలుసన్నారు. 2019 లో వివేకా హత్య జరిగినప్పుడు రాష్ట్రం ఉలిక్కిపడిందని, అది గుండెపోటు కాదని.. గొడ్డలిపోటు, సుత్తెపోట్లని దేశ ప్రజలందరి కంటే ముందు తెలిసిన వ్యక్తి జగన్ రెడ్డి అని వివరించారు. ఇంత తెలిసినా మనిషి శవం దగ్గరకు వెళ్లి ఏమి తెలియనట్లు ఉన్నాడు? రక్తం పంచిన తండ్రి తమ్ముడు రక్తపు మరకలతో దారుణంగా చంపబడితే.. తన టీవీల్లో ఏమి జరగలేదని తప్పుడు ప్రచారం చేయించాడని తెలిపారు. అసలు జగన్ రెడ్డికి మానవత్వం ఉందా? ముళ్ల కంపల్లో సింగయ్యను పడేస్తే.. పోలీసులు బాధ్యతగా తీసుకొని అంబులెన్స్ లో ఆసుపత్రికి పంపారని చెప్పారు.



# ఫీజు బకాయిలు విడతల వారీగా చెల్లిస్తాం

- ఉన్నత విద్యా కళాశాలల సమాఖ్య ప్రతినిధి బృందంతో చర్చలు
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హైదరాబాద్ : రాష్ట్రంలో పేరుకుపోయిన వేల కోట్ల ఫీజు బకాయిలను విడతల వారీగా విద్యార్థులకు చెల్లిస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం ఉదయం ప్రజా భవన్లో ఆయనను ఉన్నత విద్యా కళాశాలల సమాఖ్య ప్రతినిధులు కలిసి ఫీజు బకాయిలకు విజ్ఞాపన పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్, ఫార్మసీ, ఎంబిఎ, బిఎడ్, లా, నర్సింగ్ తదితర కళాశాలలకు మూడేళ్ళుగా పేరుకుపోయిన వేల కోట్ల ఫీజు బకాయిల గురించి ఉప ముఖ్యమంత్రి వివరంగా చర్చించారు. ఈ సందర్భంగా సమాఖ్య చైర్మన్ డా నిమ్మటూరి రమేష్ బాబు (అరోరా విద్యా సంస్థల చైర్మన్), వివిధ రకాల గణాంకాలతో స్కాలర్షిప్పుల బకాయిలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి ఆర్థిక భారం లేకుండా చెల్లించవచ్చో ఒక ప్రత్యేక ప్రత్యామ్నాయ ప్రణాళికను ఉప ముఖ్యమంత్రికి వివులంగా వివరించారు. దీనిపై ఉప ముఖ్యమంత్రి స్పందిస్తూ ఈ నెల 7వ తేదీన సచివాలయంలో సంబంధిత మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇతర ఉన్నతాధికారులతో కలిసి అధికారిక సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం డిగ్రీ ఫైనల్ ఇయర్ పూర్తి చేసిన విద్యార్థులకు నాలుగేళ్ళ పాటు ఉన్న ఫీజు బకాయిలను, దానితో పాటు వివిధ కళాశాలలకు మంజూరు చేసిన టోకెన్ మొత్తాల బకాయిలను తక్షణం విడుదల చేయాలని ప్రతినిధి బృందం ఉప ముఖ్యమంత్రిని కోరారు. ఈ సమావేశంలో అరోరా రమేష్ బాబుతో పాటు కొడాలి కృష్ణారావు, ప్రదీప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి మోడల్‌గా తెలంగాణ డిజాస్టర్ మేనేజిమెంట్

- తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ పునర్వ్యవస్థీకరణ
- నదీపరివాహక ప్రాంత నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు
- రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్ :- ప్రకృతి వైపరీత్యాలను సమర్థవంతంగా ఎదుర్కొని వీలైనంత వరకు ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా ఉండేలా తెలంగాణ డిజాస్టర్ మేనేజిమెంట్ అథారిటీ (తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ)ని బలోపేతం చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. దేశానికి ఒక మోడల్‌గా ఉండేలా వ్యవస్థను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణా సంస్థ ను పునర్వ్యవస్థీకరించినట్లు వెల్లడించారు. ఈ సంస్థకు గౌరవ ముఖ్యమంత్రి చైర్మన్‌గా ఉంటారని ఇందులో రెవెన్యూ, హెూమ్, ఆర్థిక, వైద్య ఆరోగ్యం, భారీ నీటిపారుదల, రహదారులు భవనాలు, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రులు సభ్యులుగానూ, చీఫ్ సెక్రటరీ మెంబర్ కన్వీనర్‌గాను, రెవెన్యూశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ప్రత్యేక ఆహ్వానితునిగా ఉంటారని తెలిపారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో గోదావరి మరియు కృష్ణా నదీ పరివాహక జిల్లాల్లో వరద నిర్వహణపై ఆయా జిల్లాల కలెక్టర్లు , ఇతర ఉన్నతాధికారులతో చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణారావు, విపత్తుల నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ "వాతావరణ మార్పుల వల్ల ఆకస్మికంగా వచ్చే వరదలు, వర్షాల సమాచారాన్ని ఐఎండీతో సమన్వయం చేసుకొని శాస్త్రీయంగా విశ్లేషించుకొని ఎప్పటికప్పుడు పై స్థాయి నుంచి కింది స్థాయి వరకు అందించేలా వ్యవస్థను రూపొందించుకోవాలి.సమాచార వ్యవస్థ మరింత బలోపేతం కావాలి. రాష్ట్ర స్థాయిలో వర్షాలు, వరదలకు సంబంధం ఉన్న ఇరిగేషన్, విద్యుత్, హెల్త్, వ్యవసాయం, పోలీస్, రవాణా తదితర విభాగాలకు ప్రత్యేక నోడల్ అధికారులను నియమిస్తున్నాం. ప్రకృతి వైపరీత్యాలను మనం అడ్డుకోలేం కానీ వాటి ప్రభావాన్ని తగ్గించడానికి ముందస్తుగా పటిష్టమైన చర్యలు తీసుకుంటే నష్టాన్ని వీలైనంతవరకు తగ్గించగలుగుతాం. ప్రధానంగా కృష్ణా గోదావరి పరీవాహక ప్రాంతాల అధికార యంత్రాంగం వరద ముంపును ముందుగానే గుర్తించి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి. దీనివలన మనం నష్టాన్ని తగ్గించినవారమవుతాం. నదీపరివాహక ప్రాంతాల్లో ఏ మేరకు వరద ఉద్ధృతి వస్తే ఏఏ గ్రామాలు ముంపునకు గురౌతాయోనన్న సమాచారాన్ని నీటిపారుదల శాఖ ముందుగానే అందించాలి. ఇతర రాష్ట్రాలలో వచ్చే వరద వివరాలు, స్థానికంగా పడిన వర్షం వివరాలు, ఎంత నీటిని విడుదల చేస్తారనే విషయాలు సవివరంగా ఉండాలి. నదీ పరివాహక ప్రాంతాల్లోని నివాసితులను వరదలు వచ్చిన ప్రతిసారీ సురక్షిత ప్రాంతాలకు తరలించడం కంటే వారికి శాశ్వత నివాసం కల్పించాలి. ఇందుకు సంబంధించి నివాసితుల వివరాలను గుర్తిస్తే అదనపు కోటా కింద ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇస్తాం." భారీ వర్షాలు, వరదల సమయంలో వాగుల్లో వంకల్లో చెరువుల్లో చిక్కుకున్నవారిని రక్షించడానికి ఎయిర్ లిఫ్ట్ మెకానిజాన్ని సిద్ధం చేసుకోవాలి. ఈ ఎయిర్ లిఫ్ట్ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల గత ఏడాది నా నియోజకవర్గం పాలేరులో చిక్కుకున్న బాధితులను రక్షించుకోలేకపోయానని ఈ సందర్భంగా మంత్రిగారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎయిర్ లిఫ్ట్ మెకానిజం ఏవిధంగా ఉండాలి, విపత్తు సంభవించిన ప్రాంతానికి ఏవిధంగా చేరుకోవాలి వంటి అంశాలపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, సెక్రటరీ శివశంకర్, అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ నాగిరెడ్డి, హైడ్రా కమీషనర్ రంగనాథ్, పంచాయితీరాజ్ కమీషనర్ సృజన, సిపి డిసిఎల్ డైరెక్టర్ ముష్రాఫ్ అలీ, వ్యవసాయ సహకార శాఖ డైరెక్టర్ బి. గోపి. ఐఎండీ అధికారిణి నాగరత్నం. సివిల్ సప్లయిస్ డైరెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్యంలో ఎమర్జెన్సీ చీకటి అధ్యాయం

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఇందిరాగాంధీ ప్రవేశపెట్టిన ఎమర్జెన్సీ ప్రజాస్వామ్యంలో చీకటి అధ్యయమని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు అన్నారు. బుధవార బిజెపి మహిళా మోర్చా తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్లోని మాక్ పార్లమెంట్ సెషన్లో బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు మాట్లాడారు. భారత ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి అధ్యాయంగా నిలిచిన ఎమర్జెన్సీకి 50 సంవత్సరాలు పూర్తన సందర్భంగా మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మాక్ పార్లమెంట్, ఆ కాలంలో ప్రజలపై జరిగిన అణచివేతను, చరిత్రలోని చీకటి రోజులను గుర్తుచేస్తోంది. తాను అప్పట్లో స్కూల్లో చదువుతున్న సమయంలో, మా నాన్నగారు దేశంలో పరిస్థితులు ఎలా ఉన్నాయో వివరించేవారు. పత్రికలు నిజమైన వార్తలు ప్రచురించలేకపోయేవి. ఏదైనా పత్రిక నిజం రాస్తే, దాన్ని నిలిపివేసేవారు. సెన్సార్ విధించేవారు. ఇవన్నీ ఎమర్జెన్సీ సమయంలో జరిగిన దుశ్చర్యలే అని అన్నారు. ఇక్కడి విద్యార్థులు చాలా చక్కగా వ్యవహరిస్తున్నారు. విద్యార్థులు ప్రదర్శిస్తున్న తీరు లెజిస్లేటివ్ బిహేవియర్ కి ఉదాహరణగా, ప్రస్తుత శాసనసభల కంటే మెరుగైన విధంగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుత రాజకీయాలలో అసెంబ్లీ లైవ్ టెలికాస్టు చూసి, తల్లిదండ్రులు తమ పిల్లలకు టీవీ చూడవద్దని చెబుతున్నారు. ఎందుకంటే అసెంబ్లీలో అసభ్య పదజాలం వినిపిస్తోంది. ఇది చాలా బాధాకరం.

ఈ మాక్ పార్లమెంట్ రాజకీయ అంశం కాదు. ఇది విద్యార్థులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించే వేదిక. ప్రధాని నరేంద్ర మోడీ చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించేలా చట్టం తీసుకురావడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో అసెంబ్లీ, అసెంబ్లీలు, పార్లమెంటులో మహిళల ప్రాతినిధ్యం పెరగనుంది, ఈ మాక్ పార్లమెంట్ సెషన్ లో పాల్గొన్న విద్యార్థుల్లో కొంతమంది భవిష్యత్తులో అసెంబ్లీ లేదా పార్లమెంట్ సభ్యులుగా మారవచ్చు. అది ఏ పార్టీ అయినా సరే, ఇది శుభ పరిణామమే. పెద్ద కుటుంబాల వారికే రాజకీయాల్లో చోటుంటుందన్న భావన తప్పు, ఆసక్తి, నైపుణ్యం ఉన్న ప్రతి ఒక్కరికి అవకాశముంటుందన్నారు.

ప్రస్తుతం అధికార, ప్రతిపక్ష పార్టీల్లో చాలామంది మహిళా ఎంపీలు ఉన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం చక్కగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మహిళా మోర్చా నాయకులు అందరికీ అభినందనలు తెలిపారు. ఈ లా కాలేజ్ మేనేజ్మెంట్ కమిటీకి నేను కూడా సభ్యుడిని. నిజం చెప్పాలంటే, ఈ కాలేజీలో లా కోర్సు ప్రారంభించడంలో నా పాత్ర ఉంది. ఈ మాక్ పార్లమెంట్కు విద్యార్థుల నుండి మంచి స్పందన వచ్చింది. మాక్ పార్లమెంట్లో స్పీకర్, అధికార పక్షం, ప్రతిపక్షం పాత్రలు నిర్వహించిన విధానం చాలా బాగుంది. ఈ మాక్ పార్లమెంటులో పాల్గొన్నవారందరికీ ప్రత్యేక అభినందనలు, శుభాకాంక్షలు.

# యువత రాజకీయాల్లోకి రావాలి


- వారిని ప్రోత్సహించేందుకు ప్రధాని నరేంద్ర మోడీ సిద్ధంగా ఉన్నారు
- కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: యువత రాజకీయాల్లోకి వస్తే వారిని ప్రోత్సహించడానికి భారత ప్రధాని నరేంద్ర మోడీ సిద్ధంగా ఉన్నారని కేంద్రమంత్రి జి కిషన్ రెడ్డి అన్నారు. బుధవారం మహిళా మోర్చా తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఎమర్జెన్సీకి 50 సంవత్సరాల సందర్భంగా ప్రజాస్వామ్యం విలువల పరిరక్షణ పై కేశవ్ మెమోరియల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో జరిగిన మాక్ పార్లమెంట్ సెషన్ లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడారు. నైతిక విలువలతో కూడిన నీతివంతమైన రాజకీయాలను ప్రవేశపెట్టాలనదే నరేంద్ర మోడీ ఉద్దేశం అన్నారు. అందుకే దేశవ్యాప్తంగా లక్షమంది యువతను రాజకీయాల్లోకి రావాలని ప్రధాని మోదీ గారు పిలువునిచ్చారు. ఈ పార్లమెంటు పాల్గొన్న యువతీ యువకులు భవిష్యత్తులో పార్లమెంట్లో వాదించే స్థాయికి ఎదగాలన్నారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యుత్తమమైన రాజ్యాంగం. పాకిస్థాన్, బంగ్లాదేశ్, శ్రీలంక వంటి అనేక దేశాల్లో రాజ్యాంగాన్ని ఉల్లంఘించి మిలటరీ పాలనలతో ప్రజాస్వామ్యాన్ని అణచివేస్తుండటంతో ఆ దేశాల్లో అంతర్గత సంక్షోభాలు ఏర్పడ్డాయి. భారతదేశంలో డా. బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని అద్భుతంగా అమలు చేస్తున్నాం. అయితే 1975లో ఇందిరాగాంధీ హయాంలో రాజ్యాంగాన్ని పక్కనపెట్టి, పౌర హక్కులను అణచివేసి, పత్రికా స్వేచ్ఛను హరించి ఎమర్జెన్సీ విధించబడింది అని గుర్తు చేశారు. ఆనాడు కేబినెట్లో చర్చించకుండా, అర్ధరాత్రి రాష్ట్రపతిని బలవంతంగా సంతకం చేయించి తెల్లారేసరికి లక్షలమందిని అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో జయప్రకాశ్ నారాయణ్, అటల్ బిహారీ వాజ్ పై ఎల్ కె అద్వానీ, వి రామారావు లాంటి ఎందరో బిజెపి నేతలు ఉన్నారన్నారు. ఎమర్జెన్సీ సమయంలో జరిగిన ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలను నేటి తరం తెలుసుకోవాలన్న ఉద్దేశంతోనే ఈ మాక్ పార్లమెంట్ నిర్వహిస్తున్నాం. ఇందిరాగాంధీ పాలనలో అవినీతి, నిరుద్యోగ సమస్యలు విపరీతంగా పెరిగిన సమయంలో, గుజరాత్, బీహార్లో నవనిర్మాణ సమితి ఏర్పాటు జరిగింది. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా విద్యార్థుల నుంచి పెద్దఎత్తున ఉద్యమం చేపట్టారు. అప్పుడు పోలీసులు వారిపై లాఠీచార్జ్ చేశారు. 1971లో లోక్సభ ఎన్నికల్లో ఓడిపోయిన సోషలిస్టు నేత రాజ్ నారాయణ్ , ఇందిరాగాంధీ ఎన్నికల్లో అవినీతికి పాల్పడ్డారని, అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేశారని సాక్ష్యాలతో సహా అలహాబాద్ హైకోర్టులో కేసు వేశారు. కోర్టు విచారణ తర్వాత ఇందిరాగాంధీ ఎన్నిక చెల్లదు అనే తీర్పు ఇచ్చింది. దీనికి ప్రతిగా ఇందిరాగాంధీ కొత్త ఆర్డినెన్స్ తీసుకొచ్చి, దేశంలో అంతర్గత సంక్షోభం పేరుతో ఎన్నికలను వాయిదా వేశారు. ఐదేళ్లకు ఓసారి జరగాల్సిన ఎన్నికలను మరో సంవత్సరం వాయిదా వేస్తూ ఎమర్జెన్సీ విధించారు. ఆనాడు హైదరాబాద్ నగరంలో కూడా అనేక మంది విద్యార్థి పరిషత్, జనసంఘ్ కార్యకర్తలు, మహిళా సంఘాలు, యువజన సంఘాలు, రిపోర్టర్లు, రాజకీయ నాయకులు లాఠీచార్జ్కు గురయ్యారు, మీసా చట్టం కింద అరెస్టయ్యారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా మాట్లాడే హక్కు తమకుందన్న ప్రజలపై, ఇందిరాగాంధీ ప్రభుత్వం రాజ్యాంగబద్ధ హక్కులను కాలరాసింది. 1977లో ఎన్నికలు వచ్చాక, ఎమర్జెన్సీ ఎత్తివేసినా, అప్పటికి అరెస్టయిన వారిలో కొంతమందిని మాత్రమే విడుదల చేశారు. అనంతరం జయప్రకాశ్ నారాయణ్ నేతృత్వంలో ఏర్పడిన జనతా పార్టీ, దేశ ప్రజాస్వామ్యాన్ని కాపాడే విధంగా ముందుకొచ్చింది. ఆ ఎన్నికల్లో ఇందిరాగాంధీ ప్రభుత్వ మంత్రులందరూ ఓడిపోయారు, ప్రజల నిశ్శబ్ద విప్లవం ద్వారా జనతా పార్టీ గెలిచింది. ఎమర్జెన్సీ కాలంలో ప్రజల మౌలిక హక్కులను హరించిన సంఘటనలను భవిష్యత్ తరాలకు తప్పకుండా తెలియజేయాల్సిన అవసరం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అన్యాయాలు, రాజ్యాంగ ఉల్లంఘనలు, ప్రజాస్వామ్య హననాన్ని విచారించేందుకు జనతా ప్రభుత్వం షా కమిషన్ను ఏర్పాటు చేసింది. ఎమర్జెన్సీ అనేది చరిత్ర కింద కప్పేయదగిన సంఘటన కాదు. ఇందిరాగాంధీ, ఆమె ప్రభుత్వం తీసుకున్న దారుణ ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలను ఈ తరం తప్పక తెలుసుకోవాలి అని హితవు పలికారు. చరిత్రను తెలుసుకోవడం, రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని రక్షించడం, భవిష్యత్తులో వాక్స్వాతంత్ర్యాన్ని రక్షించుకోవడం, దేశాన్ని సరైన దిశగా నడిపించడం, పేదరిక నిర్మూలన వంటి బాధ్యతలు యువత భుజాల మీదే ఉన్నాయి. అందుకే ప్రధాని నరేంద్ర మోదీ గారు యువతను రాజకీయాల్లోకి రావాలని పిలువునిచ్చారు.

# తెలంగాణ సంస్కృతిపై మరిన్ని పరిశోధనలు

## పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు




హైదరాబాద్: తెలంగాణ సంస్కృతి, జీవన విధానంపై పరిశోధనలు జరగాల్సిన అవసరం ఉందని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పరిశోధనల కోసం ఉస్మానియా విశ్వవిద్యాలయానికి తమ శాఖ ద్వారా కోటి రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆర్ట్స్ సోషల్ సైన్సెస్ లో విభిన్న అంశాల సంవాదం, సంభాషణ అనే అంశంపై ఏర్పాటు చేసిన రెండు రోజుల జాతీయ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జీవన విధానం గతితప్పడం ఎన్నో సమస్యలకు కారణమవుతుందన్న మంత్రి జూపల్లి కృష్ణారావు.... సామాజిక రుగ్మతలు, దురలవాట్లు, తాహతుకు మించిన ఆడంబరాల వల్ల కుటుంబాలు చితికిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులు తెలంగాణ జీవన విధానంపై పరిశోధనలు జరిపి.... మార్పు తీసుకొచ్చే దిశగా బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఇందుకోసం ప్రభుత్వ నుంచి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మానవీయ, సామాజిక శాస్త్రాలలో పరిశోధనలు విస్తృతమైనప్పుడే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆకాంక్షించారు.

కార్యక్రమానికి చీఫ్ ప్యాట్రన్ గా వ్యవహరించిన ఓయూ ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం మాట్లాడుతూ... ప్రస్తుత పోటీ ప్రపంచంలో విభిన్న అంశాల్లో ప్రావీణ్యం పొందాల్సిన అనివార్యతను నొక్కి చెప్పారు. నైపుణ్యాభివృద్ధిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా దృష్టిసారించాయని... విధాన నిర్ణయాల్లో భాగంగా మల్టీ డిసిప్లినరీ కోర్సులు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ఇందులో భాగాంగానే రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసిందన్నారు. విభిన్న అంశాల్లో పట్టు సాధించిన వారికి ఉద్యోగావకాశాలు మెండుగా ఉన్న విషయాన్ని ఉదాహరణలతో వివరించారు. అన్ని అంశాల్లోనూ ప్రస్తుత సమాజం మల్టీ డైమెన్షన్ లో ముందుకు సాగుతోందని గుర్తు చేశారు. అకడమిక్ లోనూ విద్యార్థులు విభిన్న సబ్జెక్టుల్లో నైపుణ్యాలు సాధించాలని సూచించారు. విద్యార్థులలో పరిశోధనాత్మక విలువలను పెంపొందింపజేసే పనులు చేస్తున్నందుకు ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ని ఈ సందర్భంగా అభినందించారు. రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో మల్టీ డిసిప్లినరీ అత్యంత కీలకమని సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ సైన్స్ ... సెస్ డైరెక్టర్ ఆచార్య రేవతి అభిప్రాయపడ్డారు. వర్తమానంగా వస్తున్న అనేక సామాజికార్థిక సమస్యలకు విశ్వవిద్యాలయాలు ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా పరిష్కారం సూచించాలని అన్నారు. ఈ దిశగా ఈ సదస్సు దిగ్విజయంగా కొనసాగాలని, అనుకున్న లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి. కాశీం మాట్లాడుతూ సామాజికార్థిక విషయాలే కాకుండా విజ్ఞాన శాస్త్రాంశాలను కూడా సాహిత్యం సృజనాత్మకంగా చిత్రించిందని అన్నారు. డార్విన్ థియరీ, భారత స్వాతంత్ర్యోద్యమం కాలం నాటి డ్రెయిన్ థియరీలను దాశరథి, చిలకమర్తి లక్ష్మీ నరసింహం లాంటి కవులు సృజనాత్మకంగా వ్యక్తం చేసారని అన్నారు. ఈ కార్యక్రమంలో యూజిసి డీన్ ప్రొ. లావణ్య, వైస్ ప్రిన్సిపాల్స్ డా. కొండా నాగేశ్వరరావు, డా. బాలు నాయక్, డా. పి. స్వాతి, డా. సి. ఎస్. స్వాతిలతో పాటు వివిధ శాఖల అధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పెద్ద యెత్తున్న ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసారు. ఆరువందల మంది ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొన్నారు. దేశంలోని వివిధ విశ్వవిద్యాలయాల నుంచి పరిశోధకులు వచ్చి వారి పరిశోధన పత్రాలను సమర్పించారు. ప్రొఫెసర్ నాగేశ్వర్, ప్రొఫెసర్ గట్టు సత్యనారాయణ, ప్రొఫెసర్ మధుసూదన్, ప్రొఫెసర్ పార్థసారథి, ఎన్ వేణుగోపాల్, డా. మామిడి హరికృష్ణ, ప్రొఫెసర్ కృష్ణ పాల్గొని మాట్లాడారు.

# ఐక్యత, దేశభక్తి జాతీయ పోటీలతో సాధ్యం

- సీఎం రేవంత్ ప్రోత్సాహంతోనే పలు జాతీయ అంతర్జాతీయ పోటీలు
- 24వ జూనియర్ జాతీయ వుషు పోటీలను ప్రారంభించిన క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

హైదరాబాద్: సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న క్రీడా ప్రాధాన్యత వల్లనే పలు జాతీయ అంతర్జాతీయ పోటీలకు హైదరాబాద్ వేదికగా మారుతోందని రాష్ట్ర క్రీడలు యువజన అభివృద్ధి శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో 24వ జూనియర్ ఉష నేషనల్ ఛాంపియన్షిప్ ను ఆయన స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడా పోటీల నిర్వహణ ద్వారా క్రీడాకారుల ఉత్సాహం నెలకొల్పడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తుందని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి క్రీడారంగంలో పలు విప్లవాత్మకమైన మార్పులు సంభవిస్తున్నాయని అన్నారు. దేశంలోనే ఆదర్శవంతమైన క్రీడా పాలసీని ప్రకటించి, క్రీడా వ్యవస్థను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. జాతీయస్థాయి క్రీడా పోటీల వల్ల క్రీడాకారుల్లో ఐక్యత, జాతీయ భావం ఏర్పడతాయని , క్రీడల వల్ల సమగ్రత, సోదరభావము పెంపొందుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. క్రీడాకారులకు , క్రీడా శిక్షకులకు ప్రోత్సాహం ఇస్తూ క్రీడా పోటీల నిర్వహణకు ప్రాధాన్యత ఇస్తామని ఆయన అన్నారు. స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి మాట్లాడుతూ, హైదరాబాద్ వేదికగా జాతీయ అంతర్జాతీయ పోటీలు నిర్వహించడానికి ముందుకు వచ్చే క్రీడా సంఘాలకు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ తరవున సహకారం అందజేస్తామని తెలిపారు. రానున్న రోజుల్లో సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో మరిన్ని క్రీడ అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వుషు ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు రోహెల్ ఆజాద్ ముఖాసి శంభు సెట్ శివం దూబె తెలంగాణ వుషు అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్సార్ ప్రేమ్ రాజ్, ఓమర్ వెంకటేశ్వర్ రెడ్డి స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్ చంద్రారెడ్డి స్టేడియం అడ్మినిస్ట్రేటర్ కన్నం మధు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## రాష్ట్రానికి సరిపడా

# యూరియాను కేంద్రం ఇచ్చింది

## కేంద్రం నుంచి రాష్ట్రానికి ఇప్పటికే 12 లక్షల టన్నుల యూరియా : డికె అరుణ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రబీ సీజన్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి 12 లక్షల టన్నుల యూరియా పంపిణీ చేసిందని మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. నిజానికి ఈ సీజన్ కోసం రాష్ట్ర రైతాంగానికి సరిపోగా దాదాపు 1.5 లక్షల టన్నుల యూరియా మిగులుతుందని ఆమె అన్నారు. ఇంకా అదనంగా అవసరం అయితే ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వ సిద్ధంగా ఉందని ఆమె అన్నారు. డి ఏ పి కోటా 1.50 లక్షల మెట్రిక్ టన్నులు కాగా కేంద్ర ప్రభుత్వం 1.72 లక్షల మెట్రిక్ టన్నుల సరఫరా చేసిందని అరుణ పేర్కొన్నారు. 2014 నుంచి ఇప్పటి దాకా 12 లక్షల కోట్ల కు పైగా ఎరువుల సబ్సిడీ రూపం లో కేంద్ర ప్రభుత్వం ఖర్చు చేసిందని ఆమె చెప్పారు.



## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావుకు అభినందనలు వెల్లువ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగా నియమితులైన ఎన్ రామచందర్ రావుకు అభినందనల వెల్లువ కొనసాగుతోంది. బిజెపి సీనియర్ నాయకురాలు నాగ పరిమళ నూతన అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన ఎన్ రామచందర్ రావు ను ఘనంగా సన్మానించారు.

# పోలీసులు క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి

## అసిస్టెంట్ ఎస్పీలతో సమీక్ష సమావేశంలో డిజిపి జితేంద్ర

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న అసిస్టెంట్ ఎస్పీలతోనూ, ప్రొబేషనరీ అసిస్టెంట్ ఎస్పీలతోనూ రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ ఐపిఎస్ బుధవారం నాడు డిజిపి కార్యాలయంలో సమావేశమయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా పలు సబ్ డివిజన్లకు ఇంచార్జిలుగా పనిచేస్తున్న వీరి నుండి ఆయా ప్రాంతాల్లోని శాంతిభద్రతల పరిస్థితిపై డిజిపి అడిగి తెలుసుకున్నారు. గత 32 సంవత్సరాలకు పైగా రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో పనిచేసిన అనుభవంతో డిజిపి డాక్టర్ జితేందర్ ఐపిఎస్ అసిస్టెంట్ ఎస్పీలకు తగు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ.... అసిస్టెంట్ ఎస్పీలు, ప్రొబేషనరీ అసిస్టెంట్ ఎస్పీలు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో తనిఖీలు నిర్వహించాలని సూచించారు. తద్వారా పోలీస్ స్టేషన్ లోకి వచ్చే బాధితుల పట్ల పోలీస్ సిబ్బంది వ్యవహరించే తీరు తెలుసుకోవచ్చని డిజిపి అన్నారు. అదేవిధంగా కేసుల దర్యాప్తులో నైపుణ్యం సంపాదించవచ్చని సూచించారు. పనితీరును సమర్థంగా నిర్వహిస్తే దాదాపు మరో 30 సంవత్సరాల పాటు ఐపీఎస్ అధికారులుగా ఈ అనుభవం ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. ఐపీఎస్ అధికారులను ప్రజలు ఇతర ఏజెన్సీలు గమనిస్తుంటాయని ప్రజాస్వామ్య వ్యవస్థ లో ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేయాలన్నారు. అసిస్టెంట్ ఎస్పీలు క్రమశిక్షణతో, ఉన్నతాధికారుల ఆదేశాలను పాటించాలని స్పష్టం చేశారు. కమ్యూనికేషన్ వ్యవస్థ మెరుగైనందున తన పరిధిలోని పోలీస్ స్టేషన్ల తనిఖీ సులభం అవుతుంది అన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. నిందితులను పట్టుకున్నప్పుడు ముఖ్యమైన నేరస్థులు ఎవరో తెలుసుకోవడం ద్వారా డ్రగ్స్ ను పూర్తిగా నిర్మూలించవచ్చని అన్నారు. అసిస్టెంట్ ఎస్పీలు చురుగ్గా పనిచేస్తే నేరాలు తగ్గుముఖం పడతాయన్నారు. గ్రామ స్థాయి పోలీస్ అధికారులను నియమించుకోవాలని సూచించారు. కళాశాలలు ప్రారంభం కానుండడంతో యాంటీ ర్యాగింగ్ కమిటీ లను ఏర్పాటు అయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అసిస్టెంట్ ఎస్పీలు అనుమానాస్పద మరణాల విషయంలో నిష్పాక్షిక దర్యాప్తు జరిగేలా పర్యవేక్షించాలన్నారు. సమీక్ష సమావేశంలో అడిషనల్ డిజిపి మహేష్ ఎం భగవత్ మాట్లాడుతూ.... పోలీస్ స్టేషన్ లకు తనిఖీలకు వెళ్లినపుడు క్రింది స్థాయికి సిబ్బందికి తగు సూచనలు అందజేయాలని అన్నారు. కేసుల దర్యాప్తులో జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. క్రిమినల్ గ్యాంగుల పట్ల, దొంగతనాలు, దోపిడీల అరికట్టేందుకు కఠిన చర్యలు చేపట్టాలన్నారు. మానవ అక్రమ రవాణా అసలు నేరస్తులను పట్టుకోవాలని అన్నారు. మల్టీ జోన్ ల ఐజిపీలు ఎస్. చంద్రశేఖర్ రెడ్డి ఐపీఎస్, తఫ్సీర్ ఇక్బాల్ ఐపీఎస్, ఏఐజి శ్రీ రమణ కుమార్, అసిస్టెంట్ ఎస్పీలు శివం ఉపాధ్యాయ, అవినాష్ కుమార్, ఎస్ శేషాద్రిని రెడ్డి, కాజల్, ఎస్ .చిత్తరంజన్, బి. చైతన్య రెడ్డి, పి. చేతన్ నితిన్, విక్రాంత్ కుమార్ సింగ్, శుభం ప్రకాష్, రాజేష్ మీనా తదితరులు సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

# పి.డి.ఎస్.యూ 72 గంటల బంద్‌ను విజయవంతం చేయండి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి.డి.ఎస్.యూతెలంగాణ రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో జులై 2,3,4 తేదీలలో ఇంజనీరింగ్,డిగ్రీ,పీజీ,ప్రొఫెషనల్ కళాశాలల 72 గంటల బంద్ ను విజయంవంతం చెయ్యాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.వి శ్రీకాంత్,పొడపంగి నాగరాజు మాట్లాడుతూ.. పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్స్ విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. విద్యా సంవత్సరం పూర్తయి తమ సర్టిఫికెట్లు తీసుకొని ఉన్నత విద్యకు వెళ్లాలంటే కళాశాల యజమాని మీకు రియంబర్స్మెంట్ రాలేదు కాబట్టి మొత్తం ఫీజు చెల్లించి మీ యొక్క సర్టిఫికెట్లు తీసుకెళ్లాలని చెబుతున్నారు దీనివల్ల విద్యార్థుల వద్ద డబ్బులు లేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

# యాజమాన్యం తప్పుంటే కఠిన చర్యలు తీసుకోవాలి

## ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ



తెలంగాణ బ్యూరోప్రతినిధి : సంగారెడ్డి జిల్లాలోని సిగాచీ ఫార్మా కంపెనీలో పేలుడు సంభవించి పెద్ద సంఖ్యలో కార్మికులు, ఉద్యోగులు మరణించిన ఘటనపై ఏఐఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ స్పందించారు. అదొక దురదృష్టకరమైన ఘటన అని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ ఘటనపై ప్రభుత్వం దర్యాప్తునకు ఆదేశించాలని కోరారు. ఈ ఘటనలో 38 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని, ఇది బాధాకరమైన ఘటన అని అన్నారు. మృతుల్లో ఎక్కువగా జార్ఖండ్కు చెందిన వారు ఉన్నారని తెలిపారు. గుర్తించలేనంతగా కాలిపోయిన మృతదేహాలకు డీఎన్ఏ పరీక్షలు చేస్తున్నారని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి సందర్శించిన తర్వాతనైనా ఘటనపై వేగంగా దర్యాప్తు జరుగుతుందని ఆశిస్తున్నానని అన్నారు.

ఈ ప్రమాదంలో సిగాచీ ఫార్మా ఫ్యాక్టరీ యాజమాన్యం తప్పిదం ఉన్నట్లు తేలితే కఠిన చర్యలు తీసుకోవాలని ఒవైసీ డిమాండ్ చేశారు. కాగా సిగాచీ ఫార్మా కంపెనీలో రియాక్టర్ పేలిపేయి పెద్ద సంఖ్యలో కార్మికులు, ఉద్యోగులు ప్రాణాలు కోల్పోయారు. సోమవారం ఉదయం ఈ ఘటన చోటుచేసుకుంది.

సూర్య
విజయవాడ
గురువారం
3 జూలై 2025



సంపాదకీయం
editpage@suryaa.com

# మహిళలపై దాడులకు ముగింపు ఎప్పుడు?

కోల్కతాలో ఇటీవల జరిగిన చట్ట కళాశాల విద్యార్థిని సామూహిక అత్యాచారం ఘటన దేశాన్ని కుదిపేసింది. మహిళలపై జరుగుతున్న హింసాత్మక దాడులు మరింత తీవ్ర రూపంలో మారుతున్నాయి. కోల్కతా నగరంలో చదువుకునే ఓ యువతి, చట్ట విద్యార్థిని, ఆమె భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆశపడుతున్న సమయంలో అఘాయిత్యానికి గురయ్యింది. సామాజిక విలువలను, మహిళల భద్రతను పూర్తిగా నిర్లక్ష్యం చేసే పరిస్థితులు కొనసాగుతూనే ఉన్నాయి.

ఇదే తరహాలో గతంలో ఢిల్లీ నగరంలో జరిగిన నిర్భయ కేసు దేశవ్యాప్తంగా పెద్ద చర్చకు దారితీసింది. ఢిల్లీలో వైద్య విద్యార్థినిపై జరిగిన సామూహిక అత్యాచారం, హత్య దేశానికి కళంకంగా మిగిలింది. నిర్భయ ఘటన తర్వాత మహిళల భద్రత కోసం ప్రత్యేక చట్టాలు, కఠిన శిక్షలు తీసుకొచ్చినా, అలాంటి అఘాయిత్యాలు తగ్గడం లేదు.

15వ దలైలామాను ఎంపిక చేసే హక్కు తమదేనని చైనా వాదిస్తోంది. దీనితో తన వారసుడి ఎంపిక గురించి దలైలామా సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. తాను మరణించిన తర్వాతే తన వారసుడు వస్తారని స్పష్టం చేశారు. 2015లో ఈ ట్రస్టును దలైలామా ఏర్పాటు చేశారు. 2011 సెప్టెంబర్ 24నే తాను టిబెట్ బౌద్ధ మత పెద్దలు, నాయకులు, ఇతర సంస్థలతో భేటీ నిర్వహించి తన వారసుడి ఎంపిక కొనసాగించాలా? అనే అంశంపై అభిప్రాయాలు కోరినట్లు పేర్కొన్నారు. దీనికి అన్నివర్గాల నుంచి సానుకూల స్పందనలు వచ్చాయన్నారు. స్పందించిన వారిలో టిబెట్ మతపెద్దలు, చైనాలోని వారు కూడా ఉన్నట్లు వెల్లడించారు. తన వారసత్వం భవిష్యత్తులో కొనసాగాలని వారంతా కోరుకున్నట్లు వెల్లడించారు. తాజా అభిప్రాయాల ఆధారంగా గాడెన్ ఫోడ్రోంగ్ ట్రస్ట్ మాత్రమే దలైలామా పునర్జన్మను నిర్ణయిస్తుందని, ఈ ప్రక్రియలో మరెవరికీ జోక్యం చేసుకొనే అధికారం లేదని తేల్చిచెప్పారు. 600 ఏళ్లుగా కొనసాగుతున్న దలైలామా సంప్రదాయం ఒక దశలో తనతోనే ముగిసిపోతుందని 14వ దలైలామా ఆందోళన చెందారు. కానీ, ఈ ఏడాది మార్చిలో తన పునర్జన్మ టిబెట్ బయట జరగొచ్చని చెప్పారు. ఇటీవలే దలైలామా 90వ పుట్టినరోజు వేడుకలు ధర్మశాలలో వైభవంగా జరిగాయి.

**చైనా రాజకీయం**

టిబెట్ను గుప్పిట పెట్టుకోవడానికి తమ చెప్పుచేతల్లో ఉండే కీలుబొమ్మను దలైలామా వారసుడిగా ఎంపిక చేయాలని చైనా ఎప్పటి నుంచో యత్నిస్తోంది. టిబెట్ను 1950లో ఆక్రమించిన చైనా- 14వ దలైలామాను వేర్పాటువాదిగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో 1959లో వేలాది మంది తన అనుచరులతో దలైలామా భారత్ చేరుకున్నారు. వీరికి భారత తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ స్వాగతం పలికారు. ధర్మశాలలో దలైలామా ఉండేందుకు అనుమతి ఇచ్చారు. టిబెట్ను తన భూభాగంలోకి మార్చేందుకు చైనా ఎన్నో ప్రయత్నాలు చేసింది. ముఖ్యంగా చైనీస్ మూలాలున్న హన్ జాతి ప్రజలు ఇబ్బడిముబ్బడిగా టిబెట్లో స్థిరపడేలా చేసింది. ఆక్రమణ తరవాత లక్షల సంఖ్యలో టిబెటన్ చిన్నారులను దూర ప్రాంతాలకు తరలించి వారికి బ్రెయిన్ వాష్ చేసింది. టిబెట్ పీఠభూమిలో విస్తారంగా బొగ్గు, రాగి, క్రోమియం, లిథియం, జింక్, సీసం, బోరాన్ నిక్షేపాలు ఉండడంతో వాటిపైనా చైనా కన్నేసింది. టిబెట్పై పట్టు కోసం భవిష్యత్తులో దలైలామా స్థానాన్ని కబ్జా చేయాలని చైనా భావించింది.

**చైనా చెరలో పంచయిన్లామా వారసుడు**

దలైలామా ఎంపికలో పంచయిన్ లామా పాత్ర చాలా కీలకం. టిబెట్లోనే ఉండిపోయిన పంచయిన్ లామా 1989లో అనుమానాస్పద స్థితిలో మరణించారు. ఆయనపై విష ప్రయోగం చేశారని వార్తలొచ్చాయి. పంచయిన్ లామా వారసుడిగా ఎంపికైన బాలుడిని తమ అధీనంలో ఉంచుకొన్నట్లు కొన్నేళ్ల కిందట చైనా ప్రకటించింది. ఈ ఎత్తుగడలను గ్రహించిన దలైలామా తన పునర్జన్మ టిబెట్ బయట కూడా జరగొచ్చని ప్రకటించారు. దీంతోపాటు వారసుడిని అంటే పునర్జన్మ పొందిన బాలుడిని ఎంపిక చేసే ప్రక్రియ కూడా తమదేనని తేల్చి చెప్పారు.

# 'ప్రేమించానని చెప్పడంలో లైంగిక వేధింపు కాదు'

- పోక్సో చట్టం కింద కేసు లో 10 ఏళ్ల తర్వాత నిర్దోషిగా విడుదల
- బాంబే హైకోర్టు సంచలన తీర్పు



న్యూఢిల్లీ : పోక్సో కేసులో దాదాపు పది సంవత్సరాలుగా శిక్ష అనుభవిస్తున్న వ్యక్తికి బాంబే హైకోర్టులో ఉపశమనం లభించింది. నాగ్పూర్ బెంచ్కు చెందిన జస్టిస్ ఊర్మిళా జోషి ఫాల్కే అతడిని నిర్దోషిగా పరిగణిస్తూ బుధవారం తీర్పు వెల్లడించారు. తనకు 'ఐలవ్యూ' చెప్పాడని లైంగికంగా వేధింపులకు గురిచేశాడని ఓ బాలిక 35 ఏళ్ల వ్యక్తిపై 2015లో కోర్టును ఆశ్రయించింది. తనను ఆటపట్టిస్తూ ఐలవ్యూ చెప్పాడని ఆమె ఆరోపించింది. ఘటన జరిగినపుడు బాలిక మైనర్ కావడం వల్ల ఆ వ్యక్తిపై పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. విచారణ అనంతరం జిల్లా సెషన్స్ కోర్టు అతడిని నిందితుడిగా పరిగణిస్తూ మూడు సంవత్సరాల జైలు శిక్ష విధించింది. దీనిపై హైకోర్టులో అప్పీల్ చేసుకున్నాడు.

సుదీర్ఘ విచారణ తర్వాత బాంబే హైకోర్టు నాగ్పూర్ బెంచ్కు చెందిన జస్టిస్ ఊర్మిళా జోషి ఫాల్కే అతడిని నిర్ధోషిగా పరిగణిస్తూ తీర్పు వెల్లడించారు. 'ఐ లవ్ యూ' చెప్పడంలో లైంగిక ఉద్దేశం ఉన్నట్లు నిరూపణ కాలేదని, ఆరోపణలు ఎదుర్కొంటున్న సదరు వ్యక్తి ఆ అమ్మాయిని తాకాలని గానీ, అసభ్యకరమైన సైగలు చేసి ఆమెను అవమానించట్లు నిరూపణ జరగలేదని పేర్కొంది. తద్వారా 10 సంవత్సరాల న్యాయ పోరాటం తర్వాత ఆ వ్యక్తిని నిర్ధోషిగా ప్రకటిస్తూ బాంబే హైకోర్టు తీర్పు వెల్లడించింది.

# బానిసత్వం కంటే చీకటి గది బెటర్

## పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్

పెషావర్ : పాకిస్థాన్ పాలకులు నిరంకుశ విధానాలను అమలు చేస్తున్నారని మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ ఆవేదన వ్యక్తంచేశారు. ఇటీవల పార్లమెంటు చేసిన ఓ చట్ట సవరణను ఉద్దేశిస్తూ ఎక్స్లో స్పందించిన ఆయన.. ఈ బానిసత్వాన్ని అంగీకరించడానికి బదులు జైల్లో చీకటి గదిలో జీవించడానికి ఇష్టపడతానని అన్నారు. తన సందేశాన్ని ప్రజలకు చేరకుండా ప్రభుత్వం అన్నివిధాలా అడ్డుకుంటోందని ఆరోపించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు తెలపాలని తన మద్దతుదారులకు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు."ప్రజాస్వామ్యంలో నాలుగు అంశాలకు చాలా ప్రాధాన్యం ఉంటుంది. ఓటుహక్కు, చట్టబద్ధ పాలన, నైతికత, స్వేచ్ఛాయుత మీడియా. ఇటీవల చేసిన ఇరవై ఆరవ రాజ్యాంగ సవరణ వీటన్నింటినీ నాశనం చేసింది. జులై 6 తర్వాత.. ఈ నిరంకుశ పాలకులకు వ్యతిరేకంగా పోరాడాలని దేశం మొత్తానికి ముఖ్యంగా పీటీఐ కార్యకర్తలకు, మద్దతుదారులకు విజ్ఞప్తి చేస్తున్నా. ఈ బానిసత్వాన్ని అంగీకరించడం కంటే జైల్లో చీకటి గదిలోనే జీవిస్తా" అని ఇమ్రాన్ పేర్కొన్నారు. తన సందేశాన్ని ప్రజలకు చేరకుండా ప్రభుత్వం అన్నివిధాలా అడ్డుకుంటోందన్నారు.

**నియంత అధికారంలోకి వస్తే..** పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్పైనా ఇమ్రాన్ ఖాన్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఓ నియంత అధికారంలోకి వస్తే.. అతడికి ఓట్లు అవసరం లేదని, ట్రయల్-అండ్-ఎర్రర్ పద్ధతిలో పాలన కొనసాగిస్తాడని విమర్శించారు. అక్కడి న్యాయవ్యవస్థపైనా మాజీ ప్రధాని మాట్లాడారు. కోర్టుల్లో 'ఎంపిక చేసిన' న్యాయమూర్తులే ఉంటున్నారని.. స్వతంత్రంగా వ్యవహరించే వాళ్లు శక్తిహీనులుగా మారిపోతున్నారని అన్నారు. దేశంలో వాక్ స్వాతంత్ర్యం కనుమరుగవుతోందన్న ఇమ్రాన్.. నిజాయతీ గల జర్నలిస్టులను లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆరోపించారు. పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ అనేక కేసులు ఎదుర్కొంటున్నారు. 2023 మే 9న ఆయన అరెస్టు అనంతరం లాహోర్లో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలపైనా అభియోగాలు ఎదుర్కొంటున్నారు. ఆగస్టు 2023 నుంచి జైల్లో ఉంటున్న ఆయన.. బెయిల్ కోసం అనేక ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ చుక్కెదురు అవుతోంది.

# యుద్ధాన్ని ముగిస్తామంటేనే..కాల్పుల విరమణ: హమాస్



వాషింగ్టన్: గాజాలో 60 రోజుల కాల్పుల విరమణ చేయడానికి అవసరమైన షరతులకు ఇజ్రాయెల్ అంగీకరించినట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ విషయంపై హమాస్ స్పందిస్తూ..తాము కూడా కాల్పుల విరమణ ఒప్పందానికి సిద్ధమే అని పేర్కొంది. కానీ 60 రోజుల కాల్పుల విరమణ కాకుండా యుద్ధానికి శాశ్వత ముగింపు పలికితేనే వారి ఒప్పందాలకు అంగీకారం తెలుపుతామని హమాస్ అధికారి తాహెర్ అల్-నును స్పష్టం చేశారు. యుద్ధాన్ని పూర్తిగా ముగించడానికి ఇజ్రాయెల్తో ఉపయోగపడే ఎటువంటి ఒప్పందం అయినా చేసుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. గాజా భూభాగాల నుంచి ఇజ్రాయెల్ పూర్తిగా వెనక్కు వెళితే దానికి బదులుగా మిగిలిన 50 మంది బందీలను విడుదల చేస్తామన్నారు.

ఈ ప్రతిపాదనపై చర్చించడానికి హమాస్ ప్రతినిధి బృందం బుధవారం కైరోలో ఈజిప్టు, ఖతార్ మధ్యవర్తులతో సమావేశం కానుందని ఈజిప్టుకు చెందిన ఓ అధికారి పేర్కొన్నారు. అయితే హమాస్ లొంగిపోతేనే యుద్ధాన్ని ముగించడానికి అంగీకరిస్తామని ఇజ్రాయెల్ పేర్కొంటోంది. ట్రంప్ ప్రకటించిన తాజా ప్రతిపాదన ప్రకారం 60 రోజుల ఒప్పందం కుదిరిందని.. ఇందులో గాజా నుంచి ఇజ్రాయెల్ దళాలను పాక్షికంగా ఉపసంహరించుకోవడం, పాలస్తీనియన్లకు మానవతా సహాయం పెంచడం వంటి చర్యలు తీసుకోనున్నామని ఇజ్రాయెల్ అధికారిక వర్గాలు వెల్లడించాయి. అయితే ఈ విషయంపై అధికారిక స్పష్టత రావాల్సి ఉంది.

గాజాలో 60 రోజుల కాల్పుల విరమణ చేయడానికి అవసరమైన షరతులకు ఇజ్రాయెల్ అంగీకరించినట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. అయితే షరతులు ఎలాంటివనేది మాత్రం పేర్కొనలేదు. గాజాకు సంబంధించి ఇజ్రాయెల్తో తమ ప్రతినిధులు సుదీర్ఘ, ఫలవంతమైన చర్చలు జరిపారని అన్నారు. ఈ ప్రాంతంలో శాంతికోసం కృషి చేస్తున్న ఖతార్, ఈజిప్టు తుది ప్రతిపాదన చేస్తాయని.. ఇది మధ్యప్రాచ్యానికి మంచిదని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. హమాస్ సైతం ఈ డీల్కు ఒప్పుకుంటుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఒక వేళ హమాస్ అంగీకరించకుంటే ఈ సమస్య మరింత జటిలం అవుతుందని హెచ్చరించారు.

# జయహో భారత్

- ఐదేళ్లలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపొందనున్న దేశం
- ప్రపంచవ్యాప్తంగా యుద్ధ మేఘాలు కమ్ముకున్నా వెరవని తీరు
- ప్రతికూల పరిస్థితులు భారత్ అధిగదమించి జీడీపీలో దూసుకెళ్తోంది
- 2030 నాటికి జర్మనీని సైతం అధిగమించటం ఖాయం

**కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీ**



ప్రపంచవ్యాప్తంగా యుద్ధ మేఘాలు కమ్ముకున్నా, ప్రతికూల పరిస్థితులు ఎదురైనా భారత్ మాత్రం జీడీపీలో దూసుకెళ్తోంది. అగ్రదేశాల జీడీపీ ఎలా ఉన్నా భారత ఆర్థిక వ్యవస్థ పరుగులు పెడుతోందని ప్రపంచ సంస్థలే చెబుతున్నాయి. ఇటీవలే జపాన్ ను అధిగమించి ప్రపంచంలోనే నాలుగవ ఆర్థిక వ్యవస్థగా ఇండియా అవతరించింది. 2030 నాటికి జర్మనీని సైతం అధిగమించి మూడో అతిపెద్ద ఎకానమీ దేశంగా భారత్ నిలుస్తుందని కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీ అన్నారు. ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా 77వ ఫౌండేషన్ డే వేడుకల్లో ఆయన ప్రసంగించారు. గత 11 ఏళ్లలో మన దేశ జీడీపీ డబుల్ అయ్యిందని చెప్పారు. 2014లో దేశ జీడీపీ 2.1 ట్రిలియన్ డాలర్లుగా ఉంటే 2025లో అది 4.3ట్రిలియన్ డాలర్లకు చేరుకుందని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతికూల పరిస్థితులు నెలకొన్నప్పటికీ.. మోడీ చేపట్టిన సంస్కరణల వల్లే ఇది సాధ్యమైందన్నారు. పేదల అభ్యున్నతి కోసం మోడీ ఎన్నో పథకాలు తీసుకొచ్చినట్లు తెలిపారు.

మోడీ స్కీమ్ లతో 27 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని హర్దీప్ సింగ్ పూరీ అన్నారు. ప్రధాన మంత్రి అవాస్ యోజన కింద 4 కోట్ల మందికి ఇళ్లు మంజూరు చేసినట్లు చెప్పారు. అదేవిధంగా 15.4 కోట్ల మందికి నల్లా కనెక్షన్ల ద్వారా తాగు నీరు అందిస్తున్నామని తెలిపారు. ఆయుష్మాన్ భారత్ స్కిమ్ తో 70కోట్ల మందికి రూ.5లక్షల బీమా అందిస్తున్నామన్నారు. ఇవన్నీ దేశాభివృద్ధికి మోడీ ప్రభుత్వ నిబద్ధతకు అద్దం పడుతున్నాయని చెప్పారు.

అంతేకాకుండా విదేశీ పెట్టుబడులను సాధించడంలో భారత్ సక్సెస్ అయ్యిందని పూరీ అన్నారు. ఇది గత దశాబ్దంతో పోలిస్తే 143శాతం పెరిగిందన్నారు. వార్షిక ఆదాయపు పన్ను రిటర్న్లు 2013-14 ఆర్థిక సంవత్సరంలో 3.6 కోట్లుగా ఉంటే.. 2024-25 ఆర్థిక ఏడాదిలో 8.5 కోట్లకు పెరిగాయని తెలిపారు. భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకుని ఏఐ సాంకేతికతను వాడుకుంటూ చార్టెడ్ అకౌంటెంట్స్ ముందుకు సాగాలని సూచించారు. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక ప్రపంచంలో అగ్రస్థానంలో నిలవాలంటే ఇది చాలా అవసరమని హర్దీప్ సింగ్ పూరీ నొక్కి చెప్పారు.

# ఆకస్మిక మరణాలకు


## కొవిడ్ వ్యాక్సిన్ కారణం కాదు కేంద్రం కీలక ప్రకటన





డిల్లీ: కరోనా మహమ్మారి తర్వాత దేశంలో ఆకస్మిక మరణాల సంఖ్య పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా 40 ఏళ్ల లోపు వారు కూడా కార్డియాక్ అరెస్టో ప్రాణాలు కోల్పోతుండటం కలవరపెడుతోంది. ఈ నేపథ్యంలో ఐసీఎంఆర్, ఎయిమ్స్ వంటి సంస్థలు దీనిపై పరిశోధనలు చేపట్టి కీలక విషయాలు వెల్లడించాయి. ఈ మరణాలకు, కొవిడ్ వ్యాక్సిన్లతో ఎలాంటి సంబంధం లేదని తమ అధ్యయనాల్లో తేలినట్లు స్పష్టం చేశాయి. మునుపటి అనారోగ్య సమస్యల ప్రభావమే ఆయా వ్యక్తుల మరణాల్లో కీలక అంశమని పేర్కొన్నాయి. ఈమేరకు అధ్యయనాల నివేదికలను కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తాజాగా ప్రకటించింది. 18-45 ఏళ్ల వయసు వారిలో ఆకస్మిక మరణాలు సంభవించడంపై ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్), నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ (ఎన్సీడీసీ), ఎయిమ్స్ పరిశోధనలు చేశాయి. 2023 మే-ఆగస్టు మధ్య 19 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని పలు ఆసుపత్రుల్లో సర్వే చేశాయి. ఆరోగ్యంగా కన్పించినప్పటికీ 2021 అక్టోబరు నుంచి 2023 మార్చి మధ్య ఉన్నట్టుండి మరణించిన వారి డేటాను పరిశీలించాయి. వీటిని అధ్యయనం చేసిన తర్వాత.. ఈ ఆకస్మిక మరణాలకు కొవిడ్ వ్యాక్సిన్లతో ఎలాంటి సంబంధం లేదని గుర్తించినట్లు ఆయా సంస్థలు వెల్లడించాయి."భారత్లో కొవిడ్ వ్యాక్సిన్లు సురక్షితం, సమర్థవంతమైనవి. వీటివల్ల దుష్ప్రభావాలు చాలా అరుదైన సందర్భాల్లో మాత్రమే కన్పించాయి. గుండె సంబంధిత ఆకస్మిక మరణాలకు అనేక కారణాలు ఉన్నాయి. జన్యుపరమైన సమస్యలు, జీవన శైలి, మునపటి అనారోగ్యాలు.. ఇలా ఏవైనా కావొచ్చు" అని అధ్యయనాల్లో తెలిపాయి. ఆధారాల్లేకుండా చేసే ఇలాంటి ప్రచారాలు వ్యాక్సిన్లపై విశ్వసనీయతను దెబ్బతీస్తాయని ఆందోళన వ్యక్తంచేశాయి. కొవిడ్ మహమ్మారి సమయంలో ఈ టీకాల వల్లే ఎంతోమంది ప్రాణాలు నిలిచాయని గుర్తుచేశాయి.

# హరియాణా రాజ్ భవన్ లో బోనాల పండుగ




చండీగఢ్ : హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ బుధవారం నాడు న్యూ ఢిల్లీలోని తెలంగాణ భవన్లో హైదరాబాద్ లాల్ దర్వాజా సింహవాహిని శ్రీ మహాకాళీ దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన 11వ వార్షిక బోనాలు పండుగ సమాప్తి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పండుగ నిర్వహణకు అద్భుతంగా కృషి చేసిన వ్యక్తులను శాలువాలు మరియు ప్రశంసా పత్రాలతో ఈ సందర్భంగా గవర్నర్ దత్తాత్రేయ గారు సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు హైదరాబాద్ లాల్ దర్వాజా సింహవాహిని శ్రీ మహాకాళీ దేవాలయా కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేసారు.

బోనాల పండుగ దేశ రాజధాని ఢిల్లీలో కొనసాగుతూ ఉంటే, ఢిల్లీ మరియు ఉత్తర భారతదేశంలో నివసిస్తున్న తెలంగాణ ప్రజలు తమ సాంస్కృతిక మూలాలతో అనుసంధానంగా ఉండేలా చేస్తుందని దత్తాత్రేయ ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు. న్యూ ఢిల్లీలో వార్షిక బోనాల పండుగ జరుపుకోవడం ద్వారా తెలంగాణ యొక్క గొప్ప సంస్కృతి మరియు సంప్రదాయాలు ప్రదర్శితమవుతున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. తన ప్రసంగంలో, బోనాలు మరియు బతుకమ్మ వంటి పండుగలు తెలంగాణ యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబిస్తాయని వారు కొనియాడారు.

హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరుపుకునే ఈ పండుగలో కాళీ దేవిని ఆరాధిస్తారని, హిందూ క్యాలెండర్ ప్రకారం ఆషాఢ మాసంలో బోనాలు నిర్వహించబడుతుందని, పండుగ యొక్క మొదటి మరియు చివరి రోజున దేవి ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని, బోనాల పండుగ తెలంగాణ యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా ఉందని, రాజధానిలో నివసిస్తున్న తెలుగు ప్రజలు అనుసంధానంగా ఉండటానికి ఇది ఒక అద్భుతమైన ఉదాహరణగా నిలుస్తుందని పేర్కొన్నారు.

బోనాల పండుగలో పాల్గొనే భక్తులు సాంప్రదాయకంగా కాళీ దేవికి అన్నం, పాలు మరియు బెల్లం సమర్పించి ప్రజలకు మంచి ఆరోగ్యం మరియు శ్రేయస్సు కలిగినవాహమని ప్రార్థిస్తారని, పండుగ సందర్భంగా ఘటాల ఊరేగింపు జరుగుతుందని, ఇందులో సాంప్రదాయ దుస్తుల్లో మహిళలు తమ తలపై మట్టి కుండలతో లేదా ఇత్తడి పాత్రలలో బోనం సమర్పణగా మోస్తూ, సాంప్రదాయ నృత్యాలు, సంగీతం మరియు డప్పు వాయిద్యాలతో దేవత ఆశీస్సులు కోరతారు. ఈ పండుగ మొదట్లో ఘోరమైన అంటువ్యాధుల నుండి ప్రజలను కాపాడేందుకు కాళీ దేవికి ప్రార్థనలు చేయడంతో ప్రారంభమైందని శ్రీ దత్తాత్రేయ గారు తెలిపారు. వారు మహాకాళీ అమ్మవారికి ఈ సందర్భంగా 'బంగారు బోనం' సమర్పించారు. తెలంగాణ రాష్ట్రం యొక్క ప్రత్యేక సాంస్కృతిక గుర్తింపును జాతీయ రాజధానిలో సంరక్షించి, ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రశంసించారు. గవర్నర్ శ్రీ దత్తాత్రేయ గారికి 'డప్పు' వాయిద్యాలతో (సాంప్రదాయ వాయిద్యం) మరియు తెలంగాణ జానపద కళల ప్రదర్శనలతో ఘనమైన సాంప్రదాయ స్వాగతం లభించింది. ఈ వేడుకలో బంగారు బోనం సమర్పణ, పోతురాజు స్వాగతం మరియు సాంప్రదాయ పూజలు నిర్వహించబడ్డాయి. సాయంత్రం అంబేద్కర్ ఆడిటోరియంలో అద్భుతమైన సాంస్కృతిక సమాప్తి కార్యక్రమం జరిగింది. 150 మందికి పైగా కళాకారులు తెలంగాణ కళారూపాలు, సంగీతం మరియు నృత్యాలను ప్రదర్శించారు. సాంప్రదాయ దుస్తుల్లో మహిళలు బోనం కుండలను మోస్తూ, ఈ కార్యక్రమాన్ని ఆధ్యాత్మికంగా మరియు దృశ్యపరంగా ఆకర్షణీయంగా మార్చారు.

### తాడేపల్లిలో 'సుపరిపాలనలో తొలి అడుగు' ప్రారంభించిన మంత్రి లోకేశ్



తాడేపల్లి: మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లిలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు. స్థానికులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. మంత్రి లోకేశ్ ఇంటింటికీ తిరుగుతూ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన కార్యక్రమాలను వివరించారు. అనంతరం తాడేపల్లి మండలం సీతానగరం వద్ద రూ.295 కోట్లతో నూతనంగా నిర్మించనున్న రిటైనింగ్ వాల్ పనులను మంత్రి పరిశీలించారు. రిటైనింగ్ వాల్.. స్థానికుల చిరకాల వాంఛ అని ఆయన చెప్పారు. వరదలు వచ్చినా స్థానికుల ఇళ్లలోకి వరదనీరు రాకుండా ఈ నిర్మాణం చేపడుతున్నట్లు లోకేశ్ తెలిపారు.



# కన్నులపండుగగా పుష్పయాగం

తిరుపతి : తిరుపతిలోని శ్రీగోవిందరాజస్వామివారి ఆలయంలో బుధవారం పుష్పయాగ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా ఉదయం 9.30-11.30 గం.ల మధ్య శ్రీదేవి, భూదేవి సమేత శ్రీగోవిందరాజస్వామి వారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంతో అభిషేకం చేశారు. అనంతరం మధ్యాహ్నం 1 నుండి సాయంత్రం 4 గంటల వరకు అర్చకుల వేదమంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల నడుమ పుష్పయాగం వైభవంగా జరిగింది. గత బ్రహ్మోత్సవాల్లో గానీ, నిత్యకైంకర్యాల్లో గానీ అర్చక పరిచారకులు, అధికార, అనధికారులు, భక్తుల వల్ల తెలిసీ తెలియక ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో తులసి, చామంతి, గన్నేరు, మొగలి, సంపంగి, రోజా, కలువలు వంటి 12 రకాల సాంప్రదాయ పుష్పాలు, తులసి, మరువం, దమనం, బిల్వం, పన్నీరాకు వంటి 6 రకాల పత్రాలు కలిపి మొత్తం 3 టన్నుల పుష్పాలతో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామివారికి పుష్పయాగం నిర్వహించారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి దాతలు విరాళంగా అందించారు. సాయంత్రం 6 గంటలకు స్వామి, అమ్మవార్లు ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షించారు. ఈ కార్యక్రమంలో టిటిడి డెప్యూటీ ఈవో శ్రీమతి శాంతి, ఉద్యానవన విభాగం డెప్యూటీ డైరెక్టర్ శ్రీ శ్రీనివాసులు, ఏఇవో శ్రీ గోపినాథ్, ఆలయ అర్చకులు,విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# విద్య, వైద్యానికే అధిక ప్రాధాన్యం

## తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తున్నాం

- హైదరాబాద్ను హెల్త్ టూరిజం హబ్‌గా మార్చేందుకు ప్రయత్నిస్తున్నాం
- ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 10 లక్షల వరకు పేదలకు ఉచిత వైద్యం
- సమస్య రాకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాల్సిన అవసరం ఉంది
- ఇందుకు సరైన విధానంతో ముందుకు వెళుతున్నాం
- సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళల కు హెల్త్ ప్రొఫైల్ కార్డును క్రియేట్ చేయాలని భావిస్తున్నాం
- ఒక యూనిక్ ఐడీతో ఈ హెల్త్ ప్రొఫైల్ కార్డులు : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తున్నామని, అందులో భాగంగా హైదరాబాద్ను హెల్త్ టూరిజం హబ్గా మార్చేందుకు ప్రయత్నిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు.నగరంలోని బంజారాహిల్స్లో ఏఐజీ ఆస్పత్రిని సీఎం రేవంత్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. నగర ప్రజలకు రెండో అతిపెద్ద హాస్పిటల్ను అందుబాటులోకి తీసుకొచ్చినందుకు డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని అభినందించారు. హైదరాబాద్, తెలంగాణకు నాగేశ్వర్ రెడ్డి గొప్ప పేరు తీసుకొచ్చారని.. ఆయన సేవలను గుర్తించి కేంద్రప్రభుత్వం పద్మవిభూషణ్ ఇచ్చిందని తెలిపారు. నాగేశ్వర్ రెడ్డి భారతరత్నకు అర్హులన్నారు. ఆయనకు భారతరత్న వచ్చేలా తెలంగాణ నుంచి తన వంతు ప్రయత్నం చేస్తానని చెప్పారు. 66 దేశాల నుంచి పేషెంట్స్ ఏఐజీ ఆసుపత్రిలో చికిత్సకు వస్తున్నారని ఇది గర్వకారణమన్నారు. .హైదరాబాద్ను హెల్త్ టూరిజం హబ్గా మార్చేందుకు ప్రయత్నిస్తున్నామని.. అందులో భాగంగానే డాక్టర్ నోరి దత్తాత్రేయుడిని క్యాన్సర్ కేర్ సలహాదారుడిగా నియమించామన్నారు. తెలంగాణ రాష్ట్రం చేపట్టే ప్రణాళికలో డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని కూడా భాగస్వాములు కావాల్సిందిగా ముఖ్యమంత్రి కోరారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 10 లక్షల వరకు ప్రభుత్వం పేదలకు ఉచిత వైద్యం అందిస్తోందన్నారు. సమస్య రాకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాల్సిన అవసరం ఉందని.. ఇందుకు సరైన విధానంతో ముందుకు వెళుతున్నామని వెల్లడించారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలకు హెల్త్ ప్రొఫైల్ కార్డును క్రియేట్ చేయాలని భావిస్తున్నామన్నారు. ఒక యూనిక్ ఐడీతో ఈ హెల్త్ ప్రొఫైల్ కార్డులు ఉంటాయని తెలిపారు. ఒకప్పుడు ఉన్న ఫ్యామిలీ డాక్టర్ వ్యవస్థపోయి ఇప్పుడు స్పెషలిస్ట్ డాక్టర్స్ రోజులు వచ్చాయన్నారు. హెల్త్ ప్రొఫైల్ క్రియేట్ చేయడం ద్వారా దీన్ని బ్రేక్ చేయొచ్చని సీఎం అన్నారు. ప్రపంచ దేశాలతో పోటీ పడగలుగుతున్నామని చెప్పడానికే మిస్ వరల్డ్ పార్టిసిపెంట్స్కు ఏఐజీ హాస్పిటల్ విజిట్ లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ప్రభుత్వ ఆసుపత్రులు నిర్మాణంలో ఉన్నాయన్నారు. గోశామహల్లో నూతన ఉస్మానియా ఆసుపత్రిని నిర్మించబోతున్నామని.. పనులు కూడా ప్రారంభమయ్యాయని అన్నారు. నిర్మాణంలో ఉన్న వివిధ ఆసుపత్రులు పూర్తైతే మొత్తం 7 వేల పడకలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. కార్పొరేట్ ఆసుపత్రులతో పోటీపడి ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం అందిస్తామని స్పష్టంచేశారు. వైద్య రంగం అభివృద్ధికి రూ.11500 కోట్లు కేటాయించామని.. రూ.21500 కోట్లు విద్యా రంగం అభివృద్ధికి కేటాయించామని తెలిపారు. పేదలకు ఉచిత వైద్యం, నాణ్యమైన విద్య అందించాలనే ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. వైద్యులు ఏడాదిలో ఒక నెల రోజులు సామాజిక బాధ్యతగా ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలందించాలన్నారు. సాంకేతిక రంగంలో ప్రపంచంలో హైదరాబాద్ కూడా ఒక వేదికగా మారిందని అన్నారు. మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి హైదరాబాద్కు డైరెక్ట్ కనెక్టివిటీ పెంచేలా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతున్నామని.. కనెక్టివిటీ పెరిగితే హైదరాబాద్ మరింత అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

### జగన్‌కు ఇస్తున్న వెసులుబాటు న్యాయస్థానాల్లో సామాన్యుడికి కూడా వర్తిస్తుందా?

- జగన్ రెడ్డిపై ఉన్న అన్ని కేసులపై విచారణ వేగవంతం కావాలి
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సింగయ్య మృతి కేసులో దర్యాప్తును నిలిపివేయాలని హైకోర్టు స్టే ఇవ్వడం ఆశ్చర్యం కలిగించిందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ఆవేదన వ్యక్తం చేశారు. కేసు పూర్వాపరాలు పరిశీలించకుండా తదుపరి చర్యలు నిలిపివేయాలని కోర్టు అనడం బాధాకరమని మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశం అన్నారు. సింగయ్య మరణంపై పోలీసులు విచారణ జరిపితే కుట్రలు బయటపడతాయని జగన్మోహన్ రెడ్డి భయపడుతున్నాడు కాబట్టే కోర్టులను ఆశ్రయిస్తున్నారని ఆయన అన్నారు. "పల్నాడు జగన్ రెడ్డి పర్యటనలో జగన్ రెడ్డి ప్రయాణిస్తున్న కారు చక్రాల కింద ఒక దళిత వృద్ధుడి తల నలిగిపోతుంటే డోరు తీసి బయటకి వచ్చి చేతులూపుకుంటూ వెళ్ళిపోయాడు. దీనిపై కారులో ఉన్న వారిని కూడా బాధ్యులను చేస్తూ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు దర్యాప్తు చేస్తుంటే జగన్మోహన్ రెడ్డి భయపడుతున్నారు. న్యాయస్థానాల్లో ఈ కేసుపై దర్యాప్తు జరగకుండా స్టే విధించమని న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారు. దర్యాప్తు సక్రమంగా జరిగితే సింగయ్య మరణం వెనకున్న కుట్ర ఎక్కడ బయటపడుతుందోనని గజ గజ వనుకుతున్నారు. జరిగిన నేరమంతా డ్రైవర్ మీదే తోసేయాలని చూస్తున్నారు. అంతా డ్రైవరే చేశాడు.. నాకేం తెలియదు అని అంటున్నారు. కారులో డ్రైవర్ పక్కన కూర్చున్న వ్యక్తిగా, కారు తాత్కాలిక ఓనర్‌గా ఉన్న నీకు ప్రమాదంపై బాధ్యత లేదా? ప్రమాదానికి గురైన వ్యక్తిని మీ కార్యకర్తలే ముళ్లపొదల్లోకి లాగేస్తే మీరు ఎందుకు వారిని వారించలేదు జగన్ రెడ్డి? అతనికి వెంటనే ప్రథమ చికిత్స అందించి ఉంటే ఆ దళితుడు బ్రతికేవాడు. అతను ప్రాణాలు కోల్పోవడానికి కారకుడు జగన్ రెడ్డే. పోలీసు ఆంక్షలను ధిక్కరించి ఓ యుద్ధానికి పోతున్నట్లు బెట్టింగ్ బ్యాచ్‌ను ప్రోత్సహించేందుకు వెళ్తున్న సమయంలో జరిగిన ఆ ఘటనకు జగన్ రెడ్డి బాధ్యుడు కాదా? ఐదేళ్లు ముఖ్యమంత్రిగా, ఒక రాజకీయ పార్టీని నడుపుతున్న జగన్ రెడ్డి పల్నాడు పర్యటనలో మానవత్వాన్ని కోల్పోయాడు" అని ఎద్దేవ చేశారు.

**హైకోర్టు స్టే ఇవ్వడం బాధాకరం**

"న్యాయస్థానాలు కూడా కేసు పూర్వాపరాలు పూర్తిగా పరిగణించకుండా దర్యాప్తు పై స్టే విధించడం బాధాకరం. ఇది చట్టబద్ధమేనా? ఈ కేసుపై పోలీసులు దర్యాప్తు చేసి నిజానిజాలు భయటపెడితే అసలు నేరస్థులు బయటకొస్తారు. ఆంధ్రప్రదేశ్ %వీఎ% యాక్ట్ నమోదైన ఈ కేసులో తదుపరి చర్యలు ఆపాలని కోర్టు స్టే ఇవ్వడం ఆశ్చర్యం కలిగించింది. చట్టాన్ని ధిక్కరించి ఏదో యుద్ధానికి పోతున్నట్లు పోలీసుల ఆదేశాలను ఉల్లంఘించి ఆత్రుతగా వెళ్తూ జరిగిన ప్రమాదాన్ని తేలిగ్గా తీసుకోవడం న్యాయమా? దర్యాప్తు నిష్పక్షపాతంగా చేయండి, పారదర్శకంగా చేయండి అని పోలీసులకు ఆదేశాలివ్వవచ్చు కానీ పూర్తిగా దర్యాప్తు ఆపండి అని హైకోర్టు చెప్పడం సబబా?" అని సందేహం వ్యక్తం చేశారు.

**ప్రభుత్వం వెంటనే అప్పీల్‌కు వెళ్ళాలి!**

"సింగయ్య మరణం వెనుక పెద్ద కుట్ర దాగుందని మాకు అనుమానంగా ఉంది. దీనిపై లోతైన దర్యాప్తు జరగాలి. కోర్టు ఇచ్చిన స్టే సబబుగా ఉందని మా దళిత వర్గాలకు అనిపించడం లేదు. ప్రభుత్వం వెంటనే హైకోర్టు ఇచ్చిన స్టేపై అప్పీల్‌కి వెళ్ళాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కేసులో జగన్ రెడ్డి, విడదల రజినీ, కారులో ఉన్న మిగిలిన వారి పాత్ర ఎంత అని విచారణ జరపాలి. జగన్ రెడ్డి నిర్లక్ష్యం వలన ఓ దళితుడు బలయ్యాడు గనుక కోర్టులో అప్పీల్ చేయాలని న్యాయాన్ని బ్రతికించాలి" అని విజ్ఞప్తి చేశారు.

**జగన్‌పై కేసుల విచారణ వేగవంతం కావాలి**

"ఎప్పుడో 31.03.2012 జగన్ పై సిబిఐ 11 చార్జిషీట్‌లు వేసింది. మరో 3 కేసుల్లో ఈడి కూడా ఛార్జ్ షీట్‌లు వేసింది. ఏమయ్యాయి ఈ కేసుల విచారణ. ఇంతవరకు విచారణ పూర్తి అవ్వకపోవడం శోచనీయం. మొన్నటి వరకు తాను ముఖ్యమంత్రిగా ప్రతి శుక్రవారం కోర్టుకు వస్తే కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి పోయి కూడా 13 నెలలు అవుతున్నా కోర్టుకు హాజరుకావడం లేదు. ఈ కేసు పురోగతిపై సంబంధిత బాధ్యులు రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలి? ముద్దాయిగా జగన్‌కు ఇస్తున్న వెసులుబాటు న్యాయస్థానాల్లో సామాన్య ముద్దాయికి కూడా వర్తిస్తుందా? వర్తింప చేస్తున్నారా? ముఖ్యమంత్రి అయినా, సామాన్యుడైనా ఎవ్వరికైనా న్యాయం ఒకటే అని కోర్టులు అంటే మరి 13 ఏళ్లుగా జగన్ రెడ్డిపై ఛార్జ్ షీట్‌లు వేసినా ఎందుకు విచారణ వేగవంతం చేయడం లేదు? అందరికీ ఒకేలా న్యాయం జరుగుతుందని సిబిఐ, న్యాయస్థానం, కేంద్రం ఒక ప్రకటన చేయాలి. జగన్ రెడ్డిపై ఉన్న అన్ని కేసులపై వేగంగా విచారణ జరిపి న్యాయాన్ని బ్రతికించాలని" న్యాయస్థానాన్ని కోరారు.




### జనవరి 28 నుంచి 31 వరకు మేడారం జాతర

# ఆసియాలోనే అతిపెద్ద గిరిజన మహా జాతర

- జాతర తేదీల ప్రకటన పట్ల మంత్రి సీతక్క హర్షం
- పూజారుల సంఘానికి ధన్యవాదాలు తెలిపిన మంత్రి
- రూ.110 కోట్లతో మేడారంలో అభివృద్ధి పనులు
- పనుల్లో వేగం పెంచాలని ఆదేశించిన మంత్రి సీతక్క


తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా గుర్తింపు పొందిన మేడారం మహా జాతర తేదీలను పూజారుల సంఘం అధికారికంగా ప్రకటించిన నేపథ్యంలో, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క హర్షం వ్యక్తం చేశారు. శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర తేదీలను ప్రకటించిన పూజారుల సంఘానికి ధన్యవాదాలు తెలిపారు. కోట్ల మంది భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలుగ కుండా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్టు మంత్రి సీతక్క ప్రకటించారు. ఇప్పుడు మహజాతర తేదీలను ప్రకటించడంతో... పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. రూ.110 కోట్లతో మేడారం లో అభివృద్ధి పనులు కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు.2026 జనవరి 28 నుంచి 31 వరకు జాతర జరగనుంది. 28న సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజు గద్దెలకు వస్తారు. 29న సమ్మక్క తల్లి చిలకలగుట్ట నుంచి గద్దెలకు చేరుకుంటారు. 30న భక్తులు మొక్కులు చెల్లించుకుంటారు. 31న సాయంత్రం 6 గంటలకు అమ్మవార్ల వనప్రవేశం తో జాతర ముగుస్తుంది. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం మేడారంలో జరిగే మహా జాతర ఏర్పాట్లను మంత్రి సీతక్క పర్యవేక్షిస్తున్నారు. జిల్లా కలెక్టర్, అధికార యంత్రాంగంతో సమీక్షలు నిర్వహిస్తూ పనులను పరుగులు పెట్టిస్తున్నారు. మేడారంలో శాశ్వత అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయని మంత్రి సీతక్క ఒక ప్రకటనలో తెలిపారు.

ఆదివాసీల గొంతుక లఖ్మా అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం: మంత్రి సీతక్క ఛత్తీస్గఢ్ రాజధాని రాయపూర్ సెంట్రల్ జైలు లో ఆ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మాజీ మంత్రి కవాసీ లఖ్మా ను పరామర్శించిన మంత్రి సీతక్క. మంత్రి సీతక్క వెంట ట్రైకార్ చైర్మన్, ఆదివాసి కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు బెల్లయ్య నాయక్, ఇతర నేతలు ఉన్నారు. జైలులో లఖ్మాను పరామర్శించి ఆయన కుటుంబ సభ్యులకు, అనుచరులకు సంఘీభావం తెలిపిన అనంతరం స్థానిక మీడియాతో మాట్లాడిన మంత్రి సీతక్క. మాజీ మంత్రి, ఆరు సార్లు ఎమ్మెల్యే, ఆదివాసిల అగ్ర నేత కవాసీ లఖ్మాని అకారణంగా అరెస్టు చేశారు. రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగానే లఖ్మాని బీజేపీ ప్రభుత్వం అక్రమ కేసులతో వేధిస్తుంది. నిరాధారమైన కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తున్నారు.

ఏలాంటి సాక్షాదారాలులేకుండానే తప్పుడు కేసులతో ఆరు నెలలుగా జైలులో పెట్టారు. బస్తర్ లో ఆదివాసీల గొంతుకగా ఉన్న లఖ్మా అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం. ఆపరేషన్ కగార్ పేరిట ఆదివాసీలను బీజేపీ ప్రభుత్వం బలవంతంగా తరిమివేస్తోంది. ఆదివాసీల అణచివేతలో బాగంగానే లఖ్మాపై తప్పుడు కేసులు నమోదు చేశారు. కవాసీ లఖ్మా కుటుంబానికి కాంగ్రెస్ అండగా నిలుస్తోంది. ఆయనకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పక్షాన పోరాటం కొనసాగుతోంది అని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

# ఏమిటి దోపిడి బడుగులపై బలవంతమేల

- జీవోకు విరుద్ధంగా ఫీజుల స్వీకరణ
- వెంటనే జీవోను అమలు చేయాలి ఫీజులను నియంత్రించాలి
- సీఎం రేవంత్ రెడ్డికి బీసీనేత ఎంపీ ఆర్ కృష్ణయ్య లేఖ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి. ప్రభుత్వం విడుదల చేసిన జీవోకు విరుద్ధంగా కాలేజీ యాజమాన్యాలు బలవంతంగా ఫీజులను వసూలు చేస్తున్నారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య ధ్వజమెత్తారు.. జీవోకు వ్యతిరేకంగా ఫీజులు బలవంతంగా వసూలు చేస్తున్నకాలేజీలు అరికట్టాలని ముఖ్యమంత్రి కి లేఖ. రాశారు

ప్రభుత్వం జీవో విరుద్ధంగా కాలేజీలు బీసీ విద్యార్థుల వద్ద ఫీజులు వసూలు చేస్తున్నారని దోస్త్ కౌన్సిలింగ్ ద్వారా కేటాయించిన విద్యార్థుల వద్ద ఆయా కాలేజీల యాజమాన్యాలు ప్రభుత్వ ఉత్తర్వులను ధిక్కరించి బీసీ ఎస్సీ ఎస్టీ విద్యార్థుల వద్ద బలవంతంగా ఫీజులు వసూలు చేస్తున్నరని వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు జోక్యం చేసుకొని జీవోఅమలు చేయాలని కోరారు అలాగే హైయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ చైర్మన్ బాలకృష్ణ రెడ్డి కి లేఖ రాశారు

అన్ని కాలేజీలకు ప్రభుత్వం దాదాపు 6000 కోట్ల ఫీజు బకాయిలు ఉన్నవి వీటిని వెంటనే విడుదల చేయాలని కోరారు. ఫీజుల బకాయిలు విడుదల చేయకపోవడం వల్లనే విద్యార్థుల వద్ద ఫీజులు వసూలు చేస్తున్నారు ఫీజులు బకాయిలను వారం రోజులలో విడుదల చేయకపోతే మంత్రులకు లందాల కమిషన్ వ్యతిరేకంగా ఉద్యమాలు చేయవలసి వలసి వస్తుందని హెచ్చరించారు. కౌన్సిలింగ్ లో దోస్త్ ద్వారా సెలెక్ట్ అయిన బీసీ ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు అర్హులైన వారికి జీవో ప్రకారం ఎలాంటి ఫీజులు వసూలు చేయరాదని ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నవి. కానీ ప్రభుత్వం జీవోలను ఉల్లంఘించి చాలా కాలేజీలు విద్యార్థుల వద్ద బలవంతంగా ఫీజులు వసూలు చేస్తున్నారు. పేద బీద కులాలు చదువుకునే ఆర్థిక స్తోమతి లేనివారు ఉన్నారు. చదువులు చదువుకోవాలని ఉద్దేశంతో ఫీజు రియంబర్స్మెంట్ స్కీంను ఆదు సంవత్సరాల ఉద్యమము చేసి పోరాడి ఈ స్కీమును 2008వ సంవత్సరంలో సాధించాము అప్పటినుంచి ఇప్పటివరకు ఆ స్కీము సాఫీగా కొనసాగుతుందో ప్రభుత్వ ఉత్త స్వాలు అమలు చేశారు. ఈ సంవత్సరం ప్రభుత్వం ఫీజులు బకాయిలు, చెల్లించడం లేదని కారణాలతో బలవంతంగా ప్రభుత్వ జీవోలను ఉల్లంఘించి విద్యార్థులను వేధించి ఫీజులు వసూలు చేస్తున్నారు ఫీజుల స్కీము ఉన్నది అని ఆశలతో బీద పిల్లలు చదువుకోవడానికి ముందుకు వస్తున్నారు ఇలా వసూలు చేయడంలో చదువు మానుకుంటున్నారు ఇది చాలా తీవ్రమైన విషయం ఇస్తున్నప్పటికై తమరు జోక్యం చేసుకొని సమస్య తీవ్రతను గుర్తుఇంచి ప్రభుత్వ జీవో ఆ ప్రకారం అడ్మీషన్లు సమయంలో ఫీజులు వసూలు చేయడానికి కఠిన ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. అని కృష్ణయ్య సీఎం కు రాసిన లేఖలు పేర్కొన్నారు.



# విధ్వంసమైన రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపిస్తున్నాం

- సీఎం చంద్రబాబు నాయకత్వం లో రాష్ట్రం అభివృద్ధి లో పయనం
- ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నాం
- ఎన్నికల హామీలను తూచాతప్ప కుండా అమలు చేసి చూపుతున్నాం
- త్వరలోనే అన్నదాత సుఖీభవ నగదు జమ అవుతుంది
- వైసీపీ హయాంలో కేంద్ర ప్రభుత్వ పథకాల నిధులను పక్కదారి పట్టించారు
- సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోంది
- "సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రాష్ట్రాన్ని రావణకాష్టంలా మార్చి, విధ్వంసం సృష్టించారని, నేడు కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అధికారం చేపట్టినప్పటి నుండి రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపిస్తున్నామని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గంలోని కోటబొమ్మాళి మండలంలో మంత్రి అచ్చెన్నాయుడు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఇంటింటికీ వెళ్లి గత ఏడాది కాలంలో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి,పెట్టుబడులు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకుని, ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, కరపత్రాలను ప్రజలకు అందించారు. . ప్రతి కుటుంబాన్ని కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని వార్డు నాయకులకు, అధికారులకు సూచించారు. అభివృద్ధిని ప్రతి ఇంటికి చేరవేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

**అభివృద్ధే లక్ష్యంగా కూటమి పార్టీల ముందడుగు**

రాష్ట్రంలో అభివృద్దే లక్ష్యంగా మూడు కూటమి పార్టీలు ఎప్పటికప్పుడు సమన్వయంతో ముందుకెళ్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ఇప్పటికే రాబోవు నాలుగేళ్ళలో అభివృద్ధి ఏ విధంగా చేయాలనే దానిపై పక్కా ప్రణాళిక ఉందన్నారు. ప్రజలు కూటమి పార్టీపై పెట్టుకున్న ఆకాంక్షలను మనం కాపాడుకోవాలని కూటమి నాయకులకు సూచించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండటం మన బాధ్యత అని గుర్తుచేశారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, భవిష్యత్తులో ఏం చేస్తామో ప్రజలకు స్పష్టంగా చెప్పాలని అన్నారు. సంక్షేమం అంటే ఏంటో చూపించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఆర్థిక సంస్కరణలు అందిపుచ్చుకుని పరిపాలన చేస్తున్నామని, ఐటీ రంగంలో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టబోతున్నామని వెల్లడించారు. చేసిన అభివృద్ధిని ప్రజలకు చెప్పడం కూడా చాలా ముఖ్యమని, రాష్ట్ర విభజన వేళ అనేక సమస్యలు వచ్చినా నిలదొక్కుకుంటు, 2014-19 సంవత్సర సమయంలో మంచి పరిపాలన అందించామని తెలిపారు. వైసీపీ హయాంలో రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి కుంటుపడిందని, నేరాలు వీపరీతంగా పెరిగాయని, లా అండ్ ఆర్డర్ పై పట్టు కోల్పోయి , విచక్షణారహితంగా దాడులకు తెగబడ్డారని మండిపడ్డారు. వైసీపీ నేతలు కేంద్ర ప్రభుత్వ పథకాల నిధులను పక్కదారి పట్టించి, జేబులు నింపుకుని అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక సుమారు 85 కేంద్ర ప్రభుత్వ పథకాలను పునరుద్ధరించామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సుపరిపాలనలో తొలి అడుగు వేసి విజయవంతంగా పూర్తిచేసామన్నారు.

**రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తున్నాం**

2024 ఎన్నికల్లో ప్రజలు సరైన సమయంలో... సరైన నిర్ణయం తీసుకుని కూటమి ప్రభుత్వానికి అధికారం వచ్చేలా చేసారని అన్నారు. దిక్కుతోచని స్థితిలో ఉన్న రాష్ట్రాన్ని సరైన మార్గంలో నడిపిస్తూ, పునర్నిర్మాణమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. కూటమి ప్రభుత్వం బ్లాక్ మెయిల్ రాజకీయాలు మనం ఎప్పుడూ చేయలేదని, కేంద్రం ప్రభుత్వం తగిన ప్రోత్సాహకాలను మన రాష్ట్రానికి అందిస్తుందని అన్నారు.ప్రస్తుతం సమస్యలన్నీ పరిష్కారం అయ్యాయని చెప్పడం లేదని, ఇంకా చాలా సమస్యలు పరిష్కరించాలని ప్రజలకు తెలియజేశారు. సేవారంగం, పారిశ్రామికరంగం, వ్యవసాయానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నామని, ఇచ్చిన హామీ ప్రకారం పింఛన్లు పెంచామని, పంటలకు గిట్టుబాటు ధర ఇచ్చి రైతులను ఆదుకుంటూ, అన్నదాత సుఖీభవ పథకం క్రింద ప్రతి రైతుకూ రూ.20 వేలు నగదును అందచేస్తున్నామని తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ రైతుల అభివృద్ధికి 90 శాతం సబ్సిడీతో డ్రిప్ పరికరాలను పంపిణీ చేయడం జరిగిందని, పాడి రైతుల కోసం రూ.2 లక్షల సబ్సిడీతో పాడి షెడ్ల నిర్మాణానికి ఆర్థిక సాయం అందించామన్నారు. మత్స్యకారులకు ఉపాధిని దెబ్బతీసే 217 జీవో ను రద్దు చేసి , మత్స్యకారుల సేవలో పథకం ద్వారా రూ.20 వేల ఆర్థిక సాయం కింద రూ. 259 కోట్ల రూపాయలు ఇప్పటికే అందచేశామని తెలిపారు.

**పథకాల అమలు పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారు**

కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలోనే ప్రజల మన్ననలను చూరగొందని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ఏడాది కాలంలోనే కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లను పెంచి ప్రజలలో మరింత నమ్మకాన్ని సాధించిదని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పేదల ఆకలి తీర్చేందుకు అన్నక్యాంటీన్ల పునరుద్ధరణ చేసామని, ఉచిత గ్యాస్ సిలిండర్లు అందచేస్తున్నామని, చదువుకునే పిల్లలు ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకాన్ని అమలు చేసామని తెలిపారు. బీసీ సంక్షేమానికి పెద్దపీట వేసిన ప్రభుత్వం బడ్జెట్లో రూ.47,456 కోట్లు కేటాయించిందని, నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం, చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించిందని మంత్రి తెలిపారు. మహిళా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని డ్వాక్రా మహిళలకు రూ.28 వేల కోట్లు బ్యాంకు లింకేజీ రుణాలు, 13 నుంచి 11 శాతానికి వడ్డీ తగ్గించి స్త్రీనిధి ద్వారా రూ. 4,500 కోట్లు రుణాలు మంజూరు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులకు పైబడి ఒప్పందాలు జరిగాయని, తద్వారా 8.5 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. గత వైకాపా ప్రభుత్వంలో దోచుకోవడం, దాచుకోవడం తప్ప ప్రజలకు ఏమీ చేయలేదని ఆరోపించారు.

### వైఎస్ జగన్ ను కలిసిన జయవర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులు

# రూ.10 లక్షల ఆర్థిక సాయం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఇటీవల జగన్ రెంటపాళ్ల పర్యటన సందర్భంగా సత్తెనపల్లిలో గుండెపోటుకు గురై జయవర్ధన్ రెడ్డి మృతి చెందిన విషయం విధితమే. ఆయన కుటుంబానికి వైసీపీ అండగా నిలిచింది. ఇప్పటికే రూ.10 లక్షల ఆర్థిక సాయం అందచేసింది. ఆయన కుటుంబానికి అండగా ఉంటామని జగన్ భరోసా ఇచ్చారు.

### మృతుల కుటుంబాలకు


# కోటి పరిహారం

ప్రమాదంలో 40 మంది మృతి, మరో 33 మందికి గాయాలు

సిగాచి యాజమాన్యం ప్రకటన



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచి కంపెనీలో జరిగిన ఘోర ప్రమాదంలో పెద్ద సంఖ్యలో కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదం జరిగిన మూడు రోజుల తర్వాత ఎట్టకేలకు కంపెనీ స్పందిస్తూ కీలక ప్రకటన చేసింది. సిగాచి ప్రమాదంపై స్టాక్ మార్కెట్లకు కంపెనీ సెక్రటరీ వివేక్ లేఖ రాశారు. ఈ ప్రమాదంలో మృాఎతిచెందిన కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం అందజేస్తామన్నారు. పరిహారంతో పాటు అన్నిరకాల బీమా క్లెయిమ్స్ను చెల్లిస్తామని ప్రకటించారు. గాయపడిన వారికి పూర్తి వైద్య సాయం అందిస్తామని, కుటుంబపోషణను తామే చూసుకుంటామని సిగాచి సెక్రటరీ తెలిపారు. ప్రమాదంలో 40 మంది మృాఎతి చెందారని, మరో 33 మందికి గాయాలు అయినట్లు చెప్పారు. ప్రమాదానికి రియాక్టర్ పేలుడు కారణం కాదని స్పష్టం చేశారు. ప్రభుత్వ నివేదిక కోసం ఎదురుచూస్తున్నామన్నారు. ప్రమాదం నేపథ్యంలో మూడు నెలల వరకు ప్లాంట్ పనులు నిలిపివేస్తామని సిగాచి యాజమాన్యం ప్రకటించింది.



# కొణిజేటి రోశయ్యకి అరుదైన గౌరవం!

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో ఇక ప్రతియేటా అధికారికంగా జూలై 4న మాజీ ముఖ్యమంత్రి, ఆర్యవైశ్య లెజెండ్ స్వర్గీయ కొణిజేటి రోశయ్య జయంతి నిర్వహించాలని మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. తెలంగాణా పర్యాటక సాంస్కృతిక శాఖకు ఈ బాధ్యతలు అప్పగించింది! అన్ని జిల్లా కేంద్రాల్లో ఆయా కలెక్టర్లు పాల్గొని రోశయ్య జయంతి నిర్వహించాలని, నివాళులు అర్పించాలని ఆదేశాలు జారీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో 16 సార్లు ఆర్థిక శాఖ మంత్రి హోదాలో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత రోశయ్యదే. వున్న ధరమ్ కరం రోడ్డులో ఒక వీధికి రోశయ్య పేరు కూడా పెట్టనున్నారు. ఆయన ఇంటికి కూతవేటు దూరంలో వున్న నేచర్ క్యూర్ ఆసుపత్రికి రోశయ్య పేరు పెట్టారు! లకిడికాపూల్ చౌరస్తాలో రోశయ్య విగ్రహం నెలకొల్పాలని ప్రభుత్వం నిర్ణయించింది.

సూర్య
విజయవాడ
గురువారం
3 జూలై 2025

suryachitramagazine@gmail.com

సూర్య సినిమా

8

# 'రానా నాయుడు సీజన్ 2'లో నాగ నాయుడు



కొత్త తరహా స్క్రీన్ ప్లే, మేకింగ్ తో "తమ్ముడు" - నిర్మాత దిల్ రాజు

"సంక్రాంతికి వస్తున్నాం" బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో వస్తున్న మరో సూపర్ హిట్ మూవీ "తమ్ముడు". నితిన్ హీరోగా దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్రీరామ్ వేణు దర్శకత్వం వహిస్తున్నారు. లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. "తమ్ముడు" సినిమా ఈ నెల 4న వరల్డ్ వైడ్ గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ నేపథ్యంలో మూవీ హైలైట్స్ ను ఇంటర్వ్యూలో తెలిపారు ప్రొడ్యూసర్ దిల్ రాజు.

- శ్రీరామ్ వేణు మా సంస్థలో ఆర్య నుంచి వర్క్ చేస్తున్నాడు. అసిస్టెంట్ డైరెక్టర్ గా, అసోసియేట్ డైరెక్టర్ గా, స్క్రిప్ట్ రైటర్ గా మాతోనే ట్రావెల్ చేస్తున్నాడు. శ్రీరామ్ వేణు మా దగ్గరనే ఉన్నాడంటే అందుకు మా మధ్య ఉన్న రిలేషన్, వేవ్ లెంగ్త్ కారణం. ఇండస్ట్రీలో డబ్బుతోనే పనులు జరుగుతుంటాయి. నాది భిన్నమైన పద్ధతి. నేను వేవ్ లెంగ్త్ కలిసిన వాళ్లతోనే జర్నీ చేస్తుంటాను. అనిల్ రావిపూడి, శ్రీకాంత్ అడ్డాల, హరీశ్ శంకర్, వంశీ పైడిపల్లి, దశరథ్..ఇలా డైరెక్టర్స్ మా సంస్థలో వర్క్ చేసి హిట్ చిత్రాలు ఇచ్చారు. శ్రీరామ్ వేణు మా సంస్థలోనే ట్రావెల్ అవుతున్నాడంటే అతనికి భారీగా డబ్బు ఇవ్వడం వల్ల కాదు. మాతో ఆయనకు ఒక కంఫర్ట్ ఉంటుంది. అనిల్ రావిపూడితో నాకొక బాండింగ్ ఉంది. ఆ బాండింగ్ లో ఒక కంఫర్ట్ ఉంటుంది. ఈ డైరెక్టర్స్ టాలెంట్ నాకు తెలుసు. కాబట్టి కథ ట్రిమ్ లో, ఎడిటింగ్ టేబుల్ దగ్గర నాకు అనిపించినవి అడుగుతా. నేను క్వశ్చన్ అడిగితే ఎందుకు అడిగాడు అని ఆలోచిస్తారు. అంతే గానీ వారి పనిలో ఇంటర్ ఫియర్ కాను.

- "తమ్ముడు" మూవీ మొదటి 20 నిమిషాల తర్వాత మిగిలిన కథంతా ఒక్కరోజులో జరుగుతుంది. ఐదారు యాక్షన్ ఎపిసోడ్స్ ఉంటాయి. వాటిలో రెండు యాక్షన్ ఎపిసోడ్స్ వైలెంట్ గా ఉన్నాయని ఎ సర్టిఫికెట్ ఇస్తామని సెన్సార్ వాళ్లు చెప్పారు. ఆ రెండు ఎపిసోడ్స్ తీసేస్తే యు బై ఎ ఇస్తామని చెప్పారు. ఈ సినిమాను థియేటర్ ఎక్స్పీరియన్స్ కోసమే చేశాం కాబట్టి ఆ ఫైట్ సీక్వెన్సులు తీసేయకుండా ఎ సర్టిఫికెట్ కు అంగీకరించాం. ఇది సంక్రాంతికి వస్తున్నాం లాంటి ఎంటర్ టైనర్ అయితే ఫ్యామిలీ ఆడియెన్స్ అందరూ రండి అని చెబుతాం. తమ్ముడు మూవీ యాక్షన్ ఓరియెంటెడ్ కంటెంట్ ఉన్న మూవీ. థియేటర్స్ కు వచ్చిన వాళ్లనైనా సంతృప్తి పరచాలి కదా అని ఎ సర్టిఫికెట్ తీసుకున్నాం. ఈ చిత్రాన్ని 150 రోజులు చిత్రీకరించారు. 80 పర్సెంట్ మూవీ అడవిలో ఉంటుంది. విజువల్స్, సౌండింగ్ హై క్వాలిటీతో ఉంటూ థియేటర్ లో ఎంజాయ్ చేసేలా రూపొందించారు దర్శకుడు శ్రీరామ్ వేణు.

- పైరసీ అరికట్టేందుకు ఇండస్ట్రీ నుంచి గట్టి చర్యలు తీసుకుంటున్నాం. కేంద్ర ప్రభుత్వం కూడా ఈ విషయంలో సపోర్ట్ చేస్తోంది. థియేటర్స్ లో కూర్చుని సినిమా రికార్డ్ చేస్తున్న నలుగురిని ఈ మధ్య పోలీసులు అరెస్ట్ చేశా రు. ఇలా రికార్డ్ చేసిన సినిమాలను చిన్న సినిమాకు 400 డాలర్స్, పెద్ద సినిమాకు వెయ్యి డాలర్స్ చొప్పున అమ్ముతున్నారు. వాళ్లకు అదే పెద్ద అమౌంట్ కానీ, నిర్మాతలు కోట్ల రూపాయలు నష్టపోతున్నారు. పైరసీని అరికట్టే చర్యలు క్రమంగా కట్టుదిట్టం అవుతాయని ఆశిస్తున్నాం. "తమ్ముడు" సినిమాకు ప్రీమియర్స్ వేసే విషయం ఆలోచిస్తున్నాం. ఎందుకంటే ప్రీమియర్స్ కోసం ప్రభుత్వం నుంచి పర్మిషన్ తీసుకోవాలి. నేను ఎఫ్ డీసీ ఛైర్మన్ గా ఒక హోదాలో ఉన్నాను కాబట్టి అన్నీ చూసుకుని చేయాలి.

# 'వార్ 2' ప్రమోషన్ల కోసం యష్ రాజ్ ఫిల్మ్స్ న్యూ స్ట్రాటెజీ





వైఆర్ఎఫ్ వ్యూహాలను అమలు చేస్తుంటుంది. 'వార్ 2'లో హృతిక్ రోషన్, ఎన్టీఆర్ తొలిసారిగా తెరపైకి కలిసి రాబోతోన్నారు. ఈ క్రమంలో వైఆర్ఎఫ్ ప్రమోషన్ల విషయంలో మరింత జాగ్రత్తగా ఉంటోంది. ఇద్దరితో సపరేట్‌గా ప్రమోషన్స్ చేయించాలని టీం భావిస్తోంది. 'హృతిక్, ఎన్టీఆర్ కలిసి 'వార్ 2'ని ప్రమోట్ చేయరు. ఏ ఈవెంట్‌లో గానీ ఈ ఇద్దరూ కలిసి కనిపించరు. అసలు 'వార్ 2' చిత్రానికి ప్రత్యేక ఆకర్షణ ఆ ఇద్దరు. అలాంటిది ఆ ఇద్దరినీ ఒకే సారి చూడాలంటే అది తెరపైనే చూడాలి. అంతే గానీ ప్రమోషన్స్‌లో ఏ ఒక్క చోట కూడా ఈ ఇద్దరూ కలిసి కనిపించరు. నేరుగా తెరపైనే ఆ ఇద్దరినీ ఒకే సారి చూస్తేనే ఆ థ్రిల్ ఉంటుంది' అని యష్ రాజ్ ఫిల్మ్స్ టీం అనుకుంటోందని ఓ సీనియర్ ట్రేడ్ అనలిస్ట్ చెప్పుకొచ్చారు. వైఆర్ఎఫ్ స్పై యూనివర్స్ ఎప్పుడూ కూడా తమ సినిమాలను ప్రత్యేకంగా ప్రమోట్ చేస్తుంటుంది. 'వార్' విషయంలోనూ ఇలాంటి ఓ స్ట్రాటజీనే ఫాలో అయింది. సినిమా రిలీజ్‌కు ముందు ఎక్కడా కూడా ఇంటర్వ్యూలు ఇవ్వలేదు. హీరోలిద్దరూ కలిసి కనిపించలేదు. 'వార్' సక్సెస్ సెలెబ్రేషన్స్‌లోనే హీరోలిద్దరూ కనిపించారు. 'పఠాన్' విషయంలో షారుఖ్ ఖాన్ కూడా ఇదే పద్ధతిని ఫాలో అయ్యారు. ఎటువంటి ప్రమోషన్ కార్యక్రమాలు చేయకుండానే సినిమాపై బజ్‌ను పెంచారు. చివరకు 'పఠాన్' ఆల్-టైమ్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. 'టైగర్ జిందా హై', టైగర్ ఫ్రాంచైజ్ %=ఖీ% స్పై యూనివర్స్‌ను ఎలా ప్రమోట్ చేశారో.. ఇతర ఏజెంట్లను పట్టుకొచ్చి ప్రమోట్ చేశారో.. అవన్నీ చూసి ప్రజలంతా ఆశ్చర్యపోయిన సంగతి తెలిసిందే కదా' అని ఓ సీనియర్ ట్రేడ్ అనలిస్ట్ చెప్పుకొచ్చారు.

## నా మాటల్ని అపార్థం చేసుకోవద్దు చరణ్ తో నాకు మంచి అనుబంధం ఉంది



తెలుగు సినీ ప్రేక్షకులకు, మెగా అభిమానులకు నమస్కారం. మా ఎస్వీసీ సంస్థకు, రామ్ చరణ్ గారికి, చిరంజీవి గారికి ఎంతో అవినాభావ సంబంధం ఉంది. చరణ్ గారికి నాకు మంచి అనుబంధం ఉంది. నేను అభిమానించే హీరోల్లో రామ్ చరణ్ గారు ఒకరు. ఆయన్ని అవమానపరచడం గాని, కించపరచడం గాని నా జన్మలో ఎప్పుడూ చేయను. నేను ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన గురించి చిన్న మాట దొర్లినా అది నా తప్పే. అది జరిగిందని అభిమానులు అనుకుంటున్నారు కాబట్టి నిజంగానే క్షమాపణలు చెబుతున్నాను. చరణ్ గారికి కూడా క్షమాపణలు చెబుతున్నాను. చరణ్ తో నాకు ఉన్నటువంటి రిలేషన్‌షిప్‌ను పాడుచేసుకోదల్చుకోలేదు. ఈరోజు జనం మాట్లాడుకుంటున్న మాటలు, బయట ట్రోలింగ్, అభిమానుల బాధలు నేను అర్థం చేసుకోగలను. ఎందుకంటే ఒక హీరోని అలా అన్నప్పుడు ఎవరూ భరించలేరు. నేను అన్న ఇంటెన్షన్ అది కాదు. మాకున్న రిలేషన్‌షిప్ క్లోజ్‌నెస్‌లో నేను మాట దొర్లాను తప్పా ఆయన్ని అవమానపరచడానికి కాదు.



## అఖండ 2: తాండవం నుంచి జననిగా హర్షాలీ మల్హోత్రా

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను హైలీ యాంటిసిపేటెడ్ 'అఖండ 2: తాండవం' కోసం నాల్గవ సారి కొలాబరేట్ అయ్యారు. ఈ హై-ఆక్టేన్ సీక్వెల్ కథ, స్కేల్, నిర్మాణం, సాంకేతిక నైపుణ్యం.. ప్రతి అంశంలో అఖండను మించి ఉంటుదని హామీ ఇస్తోంది. ప్రతిష్టాత్మకమైన 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై నిర్మాతలు రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట అత్యంత భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎం. తేజస్విని నందమూరి సగర్వంగా సమర్పిస్తున్నారు. మేకర్స్ ఈరోజు జననిగా హర్షాలీ మల్హోత్రా ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు. సల్మాన్ ఖాన్ బజరంగీ భాయిజాన్‌లో చైల్డ్ ఆర్టిస్ట్‌గా కనిపించిన హర్షాలీ మల్హోత్రా అఖండ 2తో టాలీవుడ్‌లోకి అడుగుపెడుతోంది. ఆమె సాంప్రదాయ చీరలో అందమైన చిరునవ్వుతో అద్భుతంగా కనిపిస్తుంది. ఈ చిత్ర టీజర్‌కు నేషనల్ వైడ్‌గా ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. టీజర్‌లో బాలకృష్ణ మునుపెన్నడూ చూడని అవతార్ లో కనిపించారు. టాలీవుడ్ లక్కీ చార్మ్ సంయుక్త ఈ చిత్రంలో హీరోయిన్ గా నటిస్తున్నారు. ఆది పినిశెట్టి పవర్ ఫుల్ క్యారెక్టర్ లో కనిపించనున్నారు. టాప్ టెక్నికల్ టీం ఈ సినిమాకి పని చేస్తోంది. ఎస్ థమన్ సంగీతం అందిస్తున్నారు. సి రాంప్రసాద్ డీవోపీగా పని చేస్తున్నారు.తమ్మిరాజు ఎడిటర్. ఎఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్.

## అవాస్తవాల్ని నమ్మకండి.. అసత్యాల్ని ప్రచారం చేయకండి -కోమలి ప్రసాద్



కోమలి ప్రసాద్ నటిగా తెలుగు తెరపై తనకు వచ్చి అవకాశాల్ని సద్వినియోగం చేసుకుంటూ మంచి నటిగా పేరు సంపాదించుకున్నారు. ఇక త్వరలోనే 'శశివదనే' చిత్రంతో తెరపైకి రాబోతోన్నారు. ఈలోపు కోమలి ప్రసాద్ మీద సోషల్ మీడియా, మీడియాలో ఓ అసత్య ప్రచారం మొదలైంది. యాక్టింగ్ కెరీర్‌ను వదిలి పెట్టారని, డాక్టర్ వృత్తిలోకి వెళ్లారని కోమలి ప్రసాద్ మీద రూమర్లు క్రియేట్ చేశారు. దీంతో ఈ వార్తల్ని ఖండిస్తూ కోమలి ప్రసాద్ సోషల్ మీడియాలో పోస్ట్ వేశారు. 'అందరికీ నమస్కారం. నేను డాక్టర్ అయ్యానని, నటనకు పూర్తిగా దూరం అయ్యానంటూ అసత్య ప్రచారాలు, తప్పుదోవ పట్టించే వార్తల్ని ప్రచురిస్తున్నారు. ప్రముఖ మీడియా సంస్థలు కూడా ఈ రూమర్లను నిజం అన్నట్టుగా ప్రచారం చేస్తున్నాయి. కానీ ఇందులో ఎలాంటి నిజం లేదని అందరికీ స్పష్టంగా తెలియజేయాలని అనుకుంటున్నాను. ఎన్నో కష్టాలు ఎదుర్కొని, ఎంతో కష్టపడి ఇప్పటి వరకు సినిమాల్లో కెరీర్‌ను కొనసాగిస్తూ ఈ స్థాయి వరకు వచ్చాను. ఆ శివుని ఆశీస్సులతో నా కెరీర్‌ను ముందుకు సాగిస్తున్నాను.

# నిహారిక కొణిదెల ప్రొడక్షన్ నెం.2గా పూజా కార్యక్రమాలతో ప్రారంభం



పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్ మీద ప్రొడక్షన్ నెం.2 గా నిహారిక కొణిదెల నిర్మిస్తున్న చిత్రానికి మానస శర్మ దర్శకత్వం వహించనున్నారు. ఈ సినిమాలో సంగీత్ శోభన్, నయన్ సారిక జంటగా నటించనున్నారు. ఈ చిత్రానికి కథను మానస శర్మ అందించగా.. స్క్రీన్ ప్లే, డైలాగ్స్‌ను మానస శర్మ, మహేష్ ఉప్పాల అందించారు. ఈ మూవీకి మన్యం రమేష్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన పూజా కార్యక్రమాల్ని బుధవారం నాడు అన్నపూర్ణ స్టూడియోస్ గ్లాస్ హౌస్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సినిమా ప్రారంభోత్సవ వేడుకకు ప్రముఖ దర్శకుడు నాగ్ అశ్విన్, కళ్యాణ్ శంకర్, మల్లిది వశిష్ట వంటి వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఇక ముహూర్తపు సన్నివేశానికి నాగ్ అశ్విన్ క్లాప్ కొట్టగా.. వశిష్ట కెమెరా స్విచ్ ఆన్ చేశారు. తొలి సన్నివేశానికి కళ్యాణ్ శంకర్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రానికి సంబంధించిన రెగ్యులర్ షూటింగ్ జూలై 15 నుంచి హైదరాబాద్, పరిసర ప్రాంతాల్లో జరగనుంది.

# కడుపుబ్బా నవ్వించే "షోటైం"



అనిల్ సుంకర ప్రౌడ్లీ ప్రెజెంట్.. స్కై లైన్ మూవీస్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై కిషోర్ గరికిపాటి నిర్మాతగా మదన్ దక్షిణామూర్తి దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం షో టైం. నవీన్ చంద్ర హీరోగా కామాక్షి భాస్కర్ల హీరోయిన్ గా నటిస్తున్న వినూత్నమైన థ్రిల్లర్ చిత్రం జూలై 4న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు రంగం సిద్ధమైంది. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత అనిల్ సుంకర ప్రజెంట్ చేస్తున్నారు. ఈ మేరకు మీడియా సమావేశం నిర్వహించారు. షో టైమ్ మూవీ జర్నీ ఎలా స్టార్ట్ అయింది అనే ప్రశ్నకు నవీన్ చంద్ర సమాధానం చెప్పారు. డైరెక్టర్ మదన్ స్టోరీ చెప్పినప్పుడు చాలా ఆసక్తికరంగా అనిపించింది. ఒక ఫ్యామిలీలో తక్కువ క్యారెక్టర్ల నడుమ సాగే ఈ కథలో ఎన్నో మలుపులు ఉన్నాయి. ప్రతీ అంశం ప్రేక్షకుడిని రంజింప చేస్తుంది అన్నారు. పోలీసు ఆఫీసర్ కామెడీనా? స్ట్రిక్ట్ ఆఫీసర్ అంటే క్యారెక్టర్ యాక్టర్ రాజా రవింద్ర మాట్లాడు.. ఇందులో చాలా మంచి పోలీసు క్యారెక్టర్ చేశాను అన్నారు. అయితే క్యారెక్టర్ చాలా సీరియస్ గా ఉన్నా.. ప్రేక్షకులకు మాత్రం మంచి ఎంటర్ టైన్ మెంట్ ఇస్తుందన్నారు.

# 'సోలో బాయ్" ప్రీ రిలీజ్



సెవెన్ హిల్స్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై శ్రీమతి వినాద్రి, బేబీ నేహా శ్రీ సమర్పణలో సెవెన్ హిల్స్ సతీష్ నిర్మాతగా నవీన్ కుమార్ దర్శకత్వంలో జులై 4వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం సోలో బాయ్. బిగ్ బాస్ సీజన్ 7 ఫేమ్ గౌతం కృష్ణ హీరోగా రమ్య పసుపులేటి, శ్వేత అవస్తి హీరోయిన్లుగా నటిస్తూ అనిత చౌదరి, పోసాని కృష్ణ మురళి, అరుణ్ కుమార్, భద్రం, షఫీ, ఆర్కే మామ తదితరులు ఈ చిత్రంలో కీలకపాత్రలు పోషించనున్నారు. త్రిలోక్ సిద్దు ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్ గా పని చేయగా ప్రవీణ్ పూడి ఎడిటింగ్ చేశారు. జుడా సంధ్య ఈ చిత్రానికి సంగీతాన్ని అందించారు. జూలై 4వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ కు వివి వినాయక్ ముఖ్య అతిథిగా హాజరు కాగా రఘు కుంచే, కేఎల్ దామోదర్ ప్రసాద్, ప్రసన్నకుమార్ తదితరులు హాజరై సోలో బాయ్ చిత్ర రిలీజ్ ఈవెంట్ ను గ్రాండ్ సక్సెస్ చేశారు. ఈ సందర్భంగా వి.వి. వినాయక్ మాట్లాడుతూ... "అందరికి నమస్కారం. ఈ చిత్ర నిర్మాత సతీష్ ఒక దర్శకునిగా ఇండస్ట్రీకి వచ్చి బట్టల రామస్వామి బయోపిక్ ద్వారా నిర్మాతగా మారారు. చాలా సాధారణ స్థాయి నుండి ఈరోజు నిర్మాతగా మారడానికి ఎంతో కష్టపడి సతీష్ ఇక్కడ వరకు వచ్చారు. ఈ చిత్రంలో నటించిన గౌతమ్ కృష్ణకు మంచి భవిష్యత్తు ఉండాలని కోరుకుంటున్నాను. అలాగే చిత్ర బృందం అందరికీ ఆల్ ద బెస్ట్. ఈ సినిమా మంచి విజయం సాధించి సతీష్ ప్రయాణానికి తోడ్పడాలని కోరుకుంటున్నాను" అన్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.